SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303574

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 16—12—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 252 6 పుటలు 12 పైసలు

ఆంధ్రపత్రిక
సారస్వతానుబంధంలో
గణదేవత
చదువుతున్నారా?

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

రాజభరణాల రద్దుపై రాష్ట్రపతి ఉత్తర్వు కొట్టివేత

సుప్రీంకోర్టు తీర్పు: రాష్ట్రపతి చర్య రాజ్యాంగ విరుద్ధమని స్పష్టీకరణ

మాజీ సంస్థానాధీశులకు భరణాలు సహా అన్ని హక్కులు, సౌకర్యాలు పునరుద్ధరణ

291వ అధికరణంలో 'ఒడంబడిక'కు చెందిన అంశం కోర్టు విచారణకు అతీతమైనది కాదని తీర్పులో వెలడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

మాజీ సంస్థానాధీశుల భరణాలను, ఇతర సౌకర్యాలను రద్దుచేస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

రాష్ట్రపతి ఉత్తర్వు రాజ్యాంగానికి విరుద్ధంగా వున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా తన తీర్పులో పేర్కొన్నారు. మిగతా పదిమంది న్యాయమూర్తులలోను ఎనిమిదిమంది రాష్ట్రపతి ఉత్తర్వు చట్టసమ్మతమైనది కాదని తమ తీర్పులో తెలియజేశారు.

రాష్ట్రపతి ఉత్తర్వు జారీచేయడానికి ముందు దరఖాస్తుదారుడు కలిగివున్న రాజభరణాలు ఏవో అన్ని హక్కులను, సౌకర్యాలను పొందుతారు అని ఈ తీర్పులో పేర్కొనబడింది.

రాష్ట్రపతి తమ అధికారాలు మించి వ్యవహరించారు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా నేడు తమ తీర్పు చెప్తూ మాజీ సంస్థానాధీశుల గుర్తింపును రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించారు.

రాష్ట్రపతి, ఉత్తర్వు వదుద్దేశంతో జారీ అయినదా, కాదా అనే విషయాన్ని తాము పరిశీలించే వీలు లేదన్నారు.

అయితే రాజ్యాంగం 366 (22)వ అధికరణ క్రింద వారసుడార్లు వున్నంతవరకు మాజీ సంస్థానాధీశుల పదవులను రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి లేదనీ, అందువల్ల ఈ ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

ఈ ఉత్తర్వు యొక్క ప్రభావంపై భరణాలను రద్దుచేయడ మన్నారు. రాజ్యాంగం ప్రకారం భరణాలు చెల్లింపు జరగవలసి ఉన్నదనీ, అందువల్ల భరణాలు 'అస్తి' అనీ ఆయన చెప్పారు.

మాజీ సంస్థానాధీశులు పొరుగే అనిచెప్పుతూ 'అస్తి'గా ఈ భరణాలకు రాజ్యాంగం రక్షణ యిచ్చిందన్నారు. అందువల్ల ఈ విషయాన్ని కోర్టు విగారించవచ్చునన్నారు.

ఒప్పందాలమంచి వచ్చే వివాదాలసుమాత్రం 363 వ అధికరణ క్రింద విచారించే వీలు లేదని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు ఈ సందర్భంలో ఈ వివాదానికి సంబంధించినంతవరకు, ఒప్పందాలకు సంబంధించిన అధికారాలను విచారించే 366(22) అధికరణ ప్రకారం గుర్తింపును మామూలుమీదగా ఉపసంహరించే అధికారంలేదనితమ అభిప్రాయమని పేర్కొన్నారు.

భరణాల చెల్లింపునకు సంబంధించిన 291 వ అధికరణకు ఒప్పందాలతో సంబంధం లేదనీ, కాని చెల్లింపులకు ఇది చట్ట రీత్యా మార్గం మాత్రమేనని అన్నారు.

రాష్ట్రపతికి సార్వభౌమాధికారం సంక్రమించిందని భావించడం తప్పు అని ప్రధాన న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు.

పొరులపై ఎంతమాత్రం సార్వభౌమాధిపత్యాన్ని చెలాయించాలనుకున్నా, భారత యూనియన్‌లో సంస్థానాల విలీనీకరణ చరిత్ర దృష్ట్యాను, రాజ్యాంగం 291, 362, 363 (22) అధికరణల దృష్ట్యాను, ఎంతమాత్రం సార్వభౌమాధికారం లేదన్నారు

ఉన్న ఏకైక అధికారం మాత్రం ఏమంటే ఒక సంస్థానాధీశుడిని తగిన వారసుని ఎన్నిక చేయడము, బహుశా బలీయమైన, తగిన కారణాలపై గుర్తింపును రద్దుచేయడము అని శ్రీ హిదయతుల్లా పేర్కొన్నారు.

మరో విధంగా జరిగే గుర్తింపు రద్దును కూడా కోర్టు పరిశీలించ వచ్చు, కూడదా అనే విషయంపై తాము అభిప్రాయ పేమీ వ్యక్తం చేయనని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.

అందువల్ల రాష్ట్రపతి తమ చర్యలకు కోర్టు పరిశీలన మించి పూర్తి రక్షణను కోర లేదన్నారు.

తమ ఇష్టం వచ్చిన జవల్స్‌కు సుబేదార్లను చేసే మొఘల్ రాజుల సార్వభౌమాధికారంగనీ, బ్రిటిష్‌చక్రవర్తికగల సార్వభౌమాధికారంగనీ రాష్ట్రపతికి సంక్రమించ లేదన్నారు.

36 వ అధికరణకు సానుకూలమైన అవ్యయార్థం చెప్పుకోవడంతో యీ ఆస్తు మరింత అధిక మయింది. ఒక నిబంధనను 363వ అధికరణలో భాగంగా చేయడానికి అధికరణకు ఒప్పందానికి గల సంబంధాన్ని తగిన దానిగా పరిగణించేలు లేదన్నారు.

ప్రధాన న్యాయమూర్తి యిలా పేర్కొన్నారు: "గుర్తింపు ఉపసంహరణ అనేది మరొకటి జరిగితే, దానిని కూడా న్యాయస్థానంలో సవాలు చేయవచ్చునా అన్న ప్రశ్నపై నేను నా అభిప్రాయం చెప్పను.

రాష్ట్రపతి, తమ చర్యలు న్యాయస్థాన పరిశీలనకుంచి పూర్తి రక్షణ పొంది వున్నవని వాదించడానికి వీలు లేదు.

తనకు యిష్టులైన వారికి సుబేదార్ పదవులు యివ్వగలిగిన మొగల్ చక్రవర్తి సార్వభౌమాధికారంగనీ, బ్రిటిష్ చక్రవర్తి సార్వభౌమాధికారం గనీ రాష్ట్రపతికి సంక్రమించలేదు.

363 వ అధికరణాన్ని పైపైన చదవ

మిగతా 2 వ పేజీలో

తీర్పు యిచ్చిన 8 మంది న్యాయమూర్తుల పేర్లు: శ్రీయుతులు షా, సిక్రి, పాలేకర్, భార్గవా, వైద్యలింగం, గ్రోవర్, దువా, హెగ్డే.

ఈ కేసును 11మంది న్యాయ మూర్తులు గల బెంచి విచారించింది. వీరిలో మెజారిటీ న్యాయమూర్తుల తీర్పు మాత్రమే కోర్టు తీర్పు అవుతుంది.

రాష్ట్రపతి ఉత్తర్వు అమలు కాకుండా వుండేందుకు మాండమస్ రిట్‌ను జారీ చేయవలసిందిగా ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా తాము స్వయంగా ఇచ్చిన తీర్పులో ఉత్తర్వు చేశారు.

దరఖాస్తు దారులకు (మాజీ సంస్థానాధీశులు) ఖర్చులు కూడా చెల్లించాలని ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వు చేశారు.

రాష్ట్రపతి ఉత్తర్వు చట్ట సమ్మతమైనది కాదని కొట్టివేసిన 8 మంది న్యాయమూర్తులు కూడా తమ తీర్పులో దరఖాస్తుదారులకు ఖర్చులు చెల్లించాలని తెలియజేశారు.

"భరణాలు స్వీకరించే విషయంలో మాజీ సంస్థానాధీశులకు గల హక్కు ఒడంబడికలకు సంబంధించినది కాక రాజ్యాంగ బద్ధమైన అనుమతి అని ఏడుగురు న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

రాజ్యాంగంలో 291 అధికరణంలో ఒడంబడికలకు సంబంధించిన అంశంలో రాజ భరణాల క్రింద చెల్లించవలసిన సొమ్ము విషయం మాచుగా ప్రాయంగా మాత్రమే వున్నదని అందువేత న్యాయస్థానం జోక్యం చేసుకొనడాన్ని నివారించే అంశం రాజ్యాంగపరంగా లేదని పై తీర్పులో తెలియ జేశారు.

మాచుగా చెల్లించబడిన అంశాన్నిబట్టి 291వ అధికరణాన్ని ఒడంబడికలకు సంబంధించిన సూత్రంగా భావించరాదని 8 మంది న్యాయమూర్తులు తమ తీర్పులో తెలిపారు.

ఇంకా నిడివిడిగా యిచ్చిన తీర్పులు ప్రకటించవలసి వున్నది. ఈ తీర్పులను న్యాయమూర్తులు జె. సి. షా, పి. కె. మిత్తర్, కె. ఎస్. హెగ్డే, ఎ. ఎన్. రేలు ఇచ్చారు.

రాజ్యసభలో రాజ్యాంగ సవరణ బిల్లు నోడిపోయిన దరిమిలా మాజీ సంస్థానాధీశుల

రాష్ట్రపతి అధికారం రాజ్యాంగానికి అతీతం కాదు

మెజారిటీ న్యాయమూర్తుల తీర్పులో వెలడి

న్యూఢిల్లీ, డిసెంబరు 16: రాష్ట్రపతికి రాజ్యాంగానికి అతీతమైన రాజ యూధికారం దఖలుపడలేదని సుప్రీంకోర్టులోని 9 మంది న్యాయమూర్తులు తమ మెజారిటీ తీర్పులో తెలియజేశారు.

రాజ్యాంగానికి అతీతమైన రాజకీయ అధికారం రాష్ట్రపతికి లేనందున, మాజీసంస్థానాధీశులు మహా దేశంలోని పౌరుల హక్కులను నివారించే అధికారం రాష్ట్రపతికి లేదని తమ తీర్పులో పేర్కొన్నారు.

ఈ తీర్పును ప్రధాన న్యాయమూర్తి శ్రీ జె. సి. షా వ్రాశారు. ఈ తీర్పును న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే కూర్చుని పోలో చదివారు. శ్రీ రే ఈ మెజారిటీ

మిగతా 2 వ పేజీలో

గుర్తింపును ఉపసంహరించుకుంటూ జారీ చేయబడిన ఉత్తర్వుపై రాష్ట్రపతి సంతకం చేశారు.

రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ అవసరమైన ప్రత్యేక మెజారిటీతో ఆమోదించింది

గత సెప్టెంబరు నెలలో రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వును ఎనిమిదిమంది మాజీ సంస్థానాధీశులు సవాలు చేశారు. వీరు గ్వాలియర్, కచ్, వఢ్వా, కొల్హాపూర్, ధరంగధర, బనారస, పాట్నా, ఉదయపూర్‌లకు చెందిన మాజీ సంస్థానాధీశులు.

వీరు దాఖలు చేసిన రిట్‌దరఖాస్తులను సెప్టెంబరు 14వ తేదీన సుప్రీంకోర్టు విచారణకు అనుమతించింది. అయితే రాష్ట్రపతి ఉత్తర్వుపై స్టే యివ్వడానికి కోర్టు నిరాకరించింది.

ఈ కేసుపై విచారణ అక్టోబరు 14వ తేదీ నుంచి 21 రోజులపాటు కొనసాగింది. ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎమ్. హిదయతుల్లా, న్యాయమూర్తులు షా, సిక్రి, పాలేకర్, భార్గవా, మిత్తర్, వైద్యలింగం, హెగ్డే, గ్రోవర్, రే, దువాలుగల బెంచి ఈ కేసును విచారించింది.

మాజీ సంస్థానాధీశుల తరపున న్యాయవాదులు శ్రీయుతులు ఎన్. ఎ. పాల్కివాలా, ఎమ్. సి. సెతల్వాడ్, ఎమ్. సి. చాగ్లా, ఎమ్. కె. నంబియార్‌లు వాదించారు.

ప్రభుత్వం తరపున అటార్నీజనరల్ శ్రీ నిరేన్‌డే, శ్రీ సొహాన్‌కుమారమంగళం వాదించారు

రాజభరణాల చెల్లింపునకు 291వ అధికరణం ఒక ప్రాతిపదిక మాత్రమే నని ప్రధాన న్యాయమూర్తి తెలిపిన అభిప్రాయంతో ఏడు

మిగతా 4 వ పేజీలో



"ఇకనుంచీ నేనూ, రామరాజూ ఒక్కటే!"— రాజాజీ.

కోర్టు హాలు కిక్కిరిసిన జనం

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : మాజీ సంస్థానాధీశుల కేసులో ప్రధాన న్యాయమూర్తి తమ తీర్పును చదవడం ప్రారంభించిన ఉదయం 10—40 గంటలకు కోర్టు హాలు జనంతో క్రిక్కిరిసిపోయింది.

తమ తీర్పులోని ప్రధాన భాగాలను చదవడానికి ప్రధాన న్యాయమూర్తికి 70 నిమిషాలు పట్టింది.

మెజారిటీ తీర్పును న్యాయమూర్తి చదువుతుండగా, కోర్టుహాలులో రణగొణ ధ్వని ఎక్కువయింది, దీనిలో న్యాయమూర్తి తీర్పు వినిపించలేదు.

మాజీ సంస్థానాధీశులు

మాజీ—సంస్థానాధిపతుల తరపున ధరంగధర వఘోరాజా, మాజీ—సంస్థానాధిపతుల మండలి కన్వీనరు లోక్‌సభలో మాట్లాడుతూ, సుప్రీం కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, మాజీ సంస్థానాధిపతులు పార్లమెంటులో చేసిన ప్రకటనలకు, వాగ్దానాలకు ఇంకా కట్టుబడి ఉండగలరన్నారు. దేశ గౌరవానికి అనుమైన విధంగా, సముచితమైన చర్యల ద్వారా తగిన పరిష్కారానికి రావడానికి తాము ఇప్పటికీ సుముఖులమేనన్నారు.

రాజభరణాలు రద్దు చేయాలనే ఇప్పటికీ ప్రభుత్వ విధానం

లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15

మాజీ సంస్థానాధీశుల భరణాలను, ఇతర హక్కులను రాజ్యాంగ విహితమైన మార్గాలద్వారా రద్దు చేయాలనే విధానానికి ప్రభుత్వం కట్టుబడివున్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇవాళ లోక్‌సభలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

మాజీ సంస్థానాధీశుల గుర్తింపును రద్దుచేస్తూ జారీ చేసిన ఉత్తర్వు రాజ్యాంగవిరుద్ధమని ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై అప్పటికప్పుడు లోక్‌సభలో గంటసేపు జరిగిన చర్చ పూర్తి అయ్యేముందు ప్రధానమంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం విధానాన్నిగురించి పై విధంగా చెప్పారు.

సుప్రీంకోర్టు తీర్పులో ప్రస్తావించిన విషయాలను గురించి బహుజాగ్రత్తగా ఆలోచించాల్సి ఉన్నదని ఆమె అన్నారు.

డా: రానుభాగ్‌సింగ్, శ్రీ ఎన్. జి. రంగా సహా సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను తాము గమనించామని కూడా ఆమె అన్నారు.

డా: రానుభాగ్‌సింగ్, శ్రీ ఎన్. జి. రంగా వెంటనే ఎన్నికలు జరపాలని కోరారు. రాజభరణాలు తదితరహక్కులరద్దుకు ప్రభుత్వం ఇంకా కట్టుబడి వున్నదని ప్రధాని చెప్పగా

ప్రభుత్వం వెంటనే కొత్తబిల్లు తేవాలి

లోక్‌సభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : మాజీ సంస్థానాధీశుల గుర్తింపు రద్దుచేస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వు చెల్లనేరదని సుప్రీంకోర్టు కొట్టివేసినకారణంగా, వెంటనే భరణాలు రద్దు చేసేందుకు ప్రస్తుత సమావేశంలోనే ఒక బిల్లు ప్రవేశపెట్టాలని నేడు లోక్‌సభలో కొత్త కాంగ్రెస్ సభ్యులు, వామపక్ష ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

మైసూరు ప్రతిపక్షనాయకులు ప్రధానమంత్రి నాజీనామా చేయాలని గట్టిగా కోరుతూ, సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవించాలన్నారు.

ప్రజలమంచి మళ్లీ అధికారం పొందుతామంటూ ప్రతిపక్షనాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా, స్వతంత్ర పార్టీ నాయకుడు ఎన్. జి. రంగా కొంతసేపు కోరారు.

నేడు సర్వోత్తరాల సమయంలోనూ కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు ఒకేసారి లేచి నుప్రీంకోర్టు తీర్పుగురించి ప్రసంగించడానికి యత్నించారు. ఆందోళనతో సభ జరిగింది.

సభాపతి సభ్యులను ప్రశాంతంగా వుండమనీ దిగా హెచ్చరిక చేయడం నిమిషాలు మరేమి విన వడలేదు.

రాష్ట్రపతి ఉత్తర్వు రద్దుచేస్తూ సుప్రీం కోర్టు తీర్పువెలువడినవిషయం తెలియజేస్తూ తరువాత నీటి అందివరని సభాపతి ప్రకటించగానే సభలో ఉభయవర్గాలనుంచి కేకలు, అరుపులు వినిపించినవి.

ప్రభుత్వం కొత్త బిల్లు తెస్తే ఒక్క రోజులో దానిని ఆమోదిస్తామని శ్రీ రంధిసింగ్ [illegible] అన్నారు.

రాజ్యసభలో

లోక్‌సభలో ప్రధాని చేసిన ప్రకటనవంటి ప్రకటనను రాజ్యసభలో సభానాయకుడు శ్రీ కె. కె. షా చేశారు. సభలో ప్రశ్నలు, గందరగోళం మధ్య ఈ ప్రకటన జరిగింది. రాజభరణాల రద్దుకు మరొక బిల్లును సభలో ప్రభుత్వం ప్రతిపాదించాలని, దానిని ఆమోదించడానికి అనువుగా సభా సమావేశాలను కూడా పొడిగించాలని ప్రతిపక్షంలోని అతివాద వర్గాల సభ్యులు కోరారు.

జంటనగరాలలో పొట్టి శ్రీరాముల వర్ధంతి

రెండు నిముషాల మౌనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15 : పొట్టి శ్రీరాములు వర్ధంతి నేడు జంట నగరాలలో జరిపారు. ఉదయం 10—50 గం. లకు రెండు నిముషాలపాటు రాక పోకలు స్తంభించి పోయాయి. ఫ్యాక్టరీలలోను పాఠశాలలోను, కార్యాలయాలలోను మౌనం పాటించారు.

రెండు నిముషాల మౌనం తరువాత సైరన్ కూసింది. మళ్లీ మామూలు కార్యకలాపాలు ప్రారంభమైనాయి.

—:o:—

హైదరాబాద్, డిసెంబరు 15: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి నేడు ఆంధ్రప్రదేశ్ విట్‌ఫండ్‌ల బిల్లును ప్రతిపక్ష సవరణలు కొన్ని చేరి పోయిన తరువాత ఆమోదించింది

పొటి శ్రీరాములకు శాసనసభ శ్రద్ధాంజలి

తెలంగాణా ఐక్యసంఘటన వారి నిష్క్రమణ

హైదరాబాద్, డిసెంబరు 15: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సంస్మరణార్థం ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేటి ఉదయం 11 గంటలకు రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం పోరాడి అశువులు బాసిన శ్రీ శ్రీరాములుపట్ల గౌరవ సూచకంగా మౌనం పాటించేటప్పుడు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో ప్రభుత్వ విధానమేమిటో తెలుసుకొనా గౌరవిస్తున్నామని అంతకుముందు శ్రీ మదన్ మోహన్ (తె. ఐ. సం.) వ్యక్తపరచారు.

శ్రీ పొట్టిశ్రీరాములు సంస్మరణార్థం మౌనం పాటించే విషయం అన్ని పార్టీల నాయకులతో సంప్రదించిన తరువాతనే తాము సభ కార్యక్రమాలలో జేర్చామని శ్రీ మదన్ మోహన్ ప్రస్తావించిన విషయంలో ముఖ్యమంత్రి సభలో లేనందువల్ల తరువాత ప్రభుత్వ విధానం తెలుసుకోవచ్చునని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

ఈ లోగా 11 గంటలకు మౌనం పాటించడం కోసం గంట మోగుతుండగా తెలంగాణా ఐక్య సంఘటన సభ్యులు సభ నుండి నిష్క్రమించారు.

దేశ ప్రతిష్ఠను కాపాడిన కోర్టు తీర్పు: రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, డిసెంబరు 15: సుప్రీం కోర్టు భారత ప్రతిష్ఠను కాపాడిందని నిరంకుశత్వాని ఎదిర్చి న్యాయానీ, ప్రజాస్వామ్యాని రక్షించుకొనడానికి అది ఒక దుర్భేద్యమైన కోట అనిదానిపట్ల ప్రజలకు గల విశ్వాసాని నిలబెట్టిందనిస్వతంత్ర పార్టీ వ్యవస్థాపక నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు పేర్కొన్నారు.

సంస్థానాధిపతుల గుర్తింపు రద్దు ఉత్తర్వును కొట్టివేస్తూ సుప్రీం కోర్టు యిచ్చిన మెజారిటీ తీర్పు పై వ్యాఖ్యానిస్తూ, వాగ్దానాలు నెరవేర్చడానికి అశక్తత అని పాలు కూడా లేకుండా పరమ నిర్దక్ష్యంగాతల పెట్టబడిన జాతీయ అప్రతిష్ఠాకర చర్య నుంచి దేశాన్ని సుప్రీం కోర్టు కాపాడిందని ఆయన అనారు.

మాజీ సంస్థానాధీశుల విషయంలో అంగీకరించబడిన బాధ్యతల రద్దుకు సంబంధించిన ఉత్తర్వు పై సంతకం చేయడం ద్వారా రాష్ట్రపతి తమ కర్తవ్య నిర్వహణలో విఫలులైనారైనారని, ఆయన ఆరోపించారు.

సంస్థానాధిపతులు శతాబ్దాలుగా అనుభవించిన అధికారాలను, భూభాగాలను భారత ప్రభుత్వానికి దారాదత్తం చేసివున్నారు భారత ప్రభుత్వం తరపున వారికి హామీ యివ్వబడిన ప్రకారం సాధిస్తూ కొంత డబ్బుచెల్లించి బతుకుతరని, కొంత ప్రత్యేక హక్కులు యివ్వబడలాయని వారికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను వాగ్దానం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ [illegible] గవర్నర్ జనరల్, రాజ్యాంగ [illegible] అధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాద్‌ల గౌరవాని కూడా సుప్రీం కోర్టు కాపాడిందని రాజాజీ అన్నారు.

ఈ హామీలు రాజ్యాంగంలో పొందుపర్చబడింది గనుక, భరణాలు ప్రభుత్వ నిధుల నుండి చెల్లించబడతాయి గనుక పార్లమెంటులో వాటిని గురించి చర్చించడానికి వీలు లేదని ఆయన చెప్పారు. ఈ హామీలు అన్ని విధాలుగాను దిగ్బంధం చేయబడినవని వివరిస్తూ, ప్రపంచ చరిత్రలో ప్రభుత్వపు హామీ కూడా యింత పకడ్బందీగా లేదని, ఆయన పేర్కొన్నారు.

కాని, ప్రభుత్వం అంగీకరించిన ఈ బాధ్యతను ఉల్లంఘించడానికి ఈ ఏడాది ప్రయత్నం జరిగిందని ఆయన అన్నారు. తమకిస్తబడిన హామీలను పురస్కరించుకుని, ఒప్పందంలో తమ భాగాన్ని నిర్వర్తించడం ద్వారా భారత్‌లో గౌరవంగా, పౌరులుగా మారిన మాజీ సంస్థానాధీశులను మోసగించడానికి జరిగినటు ప్రయత్నంలోని అనీతి తీవ్ర ఖండనకు పెద్దపీట వేసి దేనికి అర్హులారని రాజాజీ చెప్పారు.

తండ్రికి కొడుకు పాపం దోషం కలగకుండా వుండడానికి అడవికి వెళ్లిన శ్రీరాముని కాలం నుండి భారత్‌లో గల సంప్రదాయం చెత్త బుట్టలో పారవేయబడిందని, ఆయన వివరించారు.

న్యాయ సంస్థతో [illegible] ఎవరికి [illegible] ప్రధాని [illegible]

మిగతా [illegible] పేజీలో

మార్కాపురం దర్శి ప్రాంతాలకు నాగార్జునసాగర్ జలాలు

శాసనసభలో మంత్రి శ్రీ సిద్ధారెడ్డి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 15:—నిధులు లభ్యమవడాన్నిబట్టి 1974—75 లో నాగార్జునసాగర్ నుండి మార్కాపురం, దర్శి తాలూకాలకు నీరు వస్తాయని నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభలో శ్రీపూల సుబ్బయ్యకు ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎన్. సిద్ధారెడ్డి చెప్పారు.

నాగార్జునసాగర్ రెండవ దశలో పాదిలి, కనిగిరి తాలూకాలకు నీరివ్వ చేస్తారు. కుడికాలువకు 1970—71కి బడ్జెట్ అంచనాలలో రు 450 లక్షలు కేటాయించారని ఆయన అన్నారు.

అసలు 1972—73 నాటికి మార్కాపురం, దర్శి తాలూకాలకు నీరు వస్తాయి చేయవలసి ఉంది. 1969లో తుపానువల్ల సంభవించిన విపరీత పరిస్థితులవల్ల 1969—70, 1970—71లలో కేటాయింపులు అనివార్యంగా లేనందువల్ల, నిర్మాణం ఆలస్యాలు, ప్రాజెక్టు కట్టడం ఖర్చులు పెరుగడంవల్ల అనుకున్న కార్యక్రమానికి కట్టుబడి ఉండటం సాధ్యం కాలేదు.

కర్నూలు డిసెంబరు 15 : అల్లగడ్డలో వస్త్రాల దుకాణాలో కర్నూలు ఉండగా కుమారి బ్రహ్మయ్య, కుమారి సుబ్బాయమ్మలపై కొందరు వ్యక్తులు బాకులు, నాటు బాంబులతో దాడి చేశారని తెలుస్తున్నది. దాడి జరిపిన వారిలో ఒకర్ని నాడు జరిగిన తరువాత తిరిగి వచ్చారాని పేలడంవల్ల పురణించాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఆత్మకూరు [కర్నూలు జిల్లా]
కలప వేలం నోటీసు

కర్నూలు జిల్లా, ఆత్మకూరు అటవీ శాఖలోని 1970—71 సం॥ డిపార్టుమెంటల్ ఎక్స్టెన్షను సంబంధించిన బైర్లూటి గవర్నమెంటు డిపోలోని సుమారు 10,000 ఘ॥ అ॥ [283.20 ఘ॥మీ.] నల్ల మద్ది, యేగి, తిరుమాను మరియు యితర నానాజాతి కలప లాట్లవారిగా ఆత్మకూరు జిల్లా అటవీశాఖాధికారివల్లగాని, వారి ప్రతినిధివల్లగాని బైర్లూటి గవర్నమెంటు డిపోలో 19—12—70 తేది ఉదయం 11 గం॥ నుండి వేలం ప్రారంభించబడును. వేలం వివరములు వాటి నిబంధనలు ఆత్మకూరు జిల్లా అటవీ శాఖాధికారినుండి తెలుసుకొనవచ్చును.

[సం] సి. మురళీధరరావు
జిల్లా అటవీశాఖాధికారి, ఆత్మకూరు.

నిరోధ్
కుటుంబ నియంత్రణకు
కుటుంబైక, సురక్షితమైన వద్దతి
ఖరీదు, ఎల్లప్పుడూ యాదృచ్ఛికంగా కాక నియంత్రణతో మాత్రమే పుట్టేటట్లు చేయగలదు. ఎల్లప్పుడు పుట్టబోవు మీ శిశువు ప్రకారం వాయిదా వేయుటకే శక్తిని ఇచ్చి నిరోధ్ యిస్తుంది. నిరోధ్ (కండోమ్) కుటుంబైకవది, సురక్షితమైనది కాబట్టి ప్రపంచమంతటా దానిని వుపయోగిస్తున్నారు. నిరోధ్‌ను వుపయోగించటంవల్ల ఆరోగ్యం దెబ్బతినదు. నిరోధ్ రబ్బరుతో తయారుచేయబడి అందరికీ ప్రభుత్వం సప్లయిచేస్తోంది. ఇప్పటికే 15 సైజులకూ కి చొప్పున ధరకు నిరోధ్‌ను అమ్ముతున్నారు. రబ్బరు తొడుగులను కిరాణా అంగడులు, మందుల షాపులు, జనరల్ స్టోర్సు, క్లినిక్‌లు మొదలైన అమ్ముతున్నారు. తమకుటుంబం పెరుగుతూనే పురుషులకు—నిరోధ్
ఆర్డా 70/15

FOOD CORPORATION OF INDIA
టెండరు నోటీసు నెం: F 16 (8)/70 L. I.

మద్రాస్ పోర్టునందు తేది 22—1—1971 నుండి లేక తరువాత నిర్ణయింపబడు తేదీ నుండి ప్రారంభమున 6 నెలల కాలము హూప్ ఐరన్ ఖరీదుకుపేసి, యెత్తికొనిపోవుటకు కంట్రాక్టర్లను నియమించుటకై జాయింట్ మేనేజర్ (పోర్ట్ అపరేషన్స్) మద్రాస్ వారిచే, సీల్డు టెండర్లు దాఖలు చేయగోరడమైనది. ఇదే షరతులు మీద కంట్రాక్టు కాలపరిమితి మరొక 6 నెలల వరకు పొడిగించుటకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు హక్కు రిజర్వు చేసికొని యున్నారు.

టెండరు ఫారములు (యితరులకు మార్చగూడదు జాయింట్ మేనేజర్ (పోర్టు అపరేషన్స్) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, 108 ఆర్మీనియన్ వీధి, మద్రాస్—1 వారి నుండి సెట్టు ఒకటికి రు. 4 (రూపాయలు నాలుగు మాత్రం) వంతున చెల్లించి తేది 18—12—1970 నుండి పొందవచ్చును. భర్తీచేసిన టెండరు ఫారము అన్నింటిని తేది 29—12—1970 సా: 4 గంటలలోగా యీ ఆఫీసునకు చేరునట్లు పంపవలెను. ఆ టెండర్లు తేది 30—12—1970 ఉ: 11 గంటలకు తెరువబడును.

ప్రతి టెండరుతో, ఎర్నెస్టు సొమ్ము క్రింద రు 200 (రూపాయలు రెండు వందలు మాత్రం) చెల్లించవలెను. ఈ మొత్తము డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో, జాయింట్ మేనేజర్ (పోర్టు అపరేషన్స్) మద్రాస్ వారికి చెల్లించబడునట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక మరి యే యితర షెడ్యూల్డు బ్యాంకు మీదగాని తీసి పంపవలెను.

మునిసిపల్ ఆఫీసు, విజయవాడ
టెండరు నోటీసు
R. C. E. 2—25109/70 dated 14 12—70

ఈ క్రింది పనులకు నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు శ్రీకటరీ వారికి 19—12—70 తేదీ: సా: 3 గంటలలోగా చేరునట్లుగా కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సాయంకాలం 3—30 గంటలకు శ్రీకటరీ వారిచే మున్సిపల్ ఆఫీసులో తెరువబడును. కవున్సిల్, ఏ టెండరునైనను లేక మొత్తం టెండర్లను ఏ కారణములలు చూపకనే అంగీకరించుటకుగాని లేక నిరాకరించుటకుగాని తగిన అధికారము కలిగియున్నది. టెండరు ఫారములు, వాటి ఖరీదు మునిసిపల్ ఖజానాలో చెల్లించి 17—12—70 తేదీ సా: 3 గంటలవరకు పొందవచ్చును. కాంట్రాక్టు డాక్యుమెంట్లు మునిసిపల్ ఇంజినీర్‌వారి కార్యాలయంలో ఆఫీసు పనిచేయు రోజులలో, ఆఫీసు గంటలలో చూచుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్	తదుపరి డిపాజిట్	టెండరు ఫారంఖరీదు
		రూ.	రూ.	రూ.	రూ.
1.	గాంధిజీ మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూలుకు రిపేర్లు. (R.C.E. 2—25109/70)	12,000	300	300	10

సం.) ఎ. కృష్ణారావు,
మున్సిపల్ ఇంజినీర్ & శ్రీకటరీ ఇన్‌ఛార్జి.

బోడిపాలెం గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు
ఆర్. జ. సం. నెం. 122/70 తేది 12—12—70

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా బోడిపాలెంగ్రామ పంచాయితీలో ఈ క్రింది పనుల చేయుటకు సీల్డు టెండర్లు తి: 28—12—70 తేది సా: గం. 3—00 వరకు బోడిపాలెం గ్రామపంచాయితీ కార్యాలయములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అధికారమివ్వబడిన వారిచేగాని పంచాయితి రిజిస్టరు కాంట్రాక్టర్లనుంచి స్వీకరించబడి అదే తేది సా. గం. 3—30 లకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరువబడును. యితర వివరములు పంచాయితి కార్యాలయములో పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	ఎస్టిమేటు	ధరావతు
1.	పోలేరమ్మగుడి దక్షిణపు బజారునకు మట్టి తోలించుట.	రూ. 3230/—	రూ.—పై 161—50
2.	పోలేరమ్మగుడి ఉత్తరపు బజారుకు మట్టి తోలించుట.	3060/—	153—00
3.	గ్రామపడమర బజారుకు మట్టి తోలించుట.	3030/—	151—50
4.	చెన్నుపాటివారి గల్లీకి మట్టి తోలించుట.	940/—	47—00
5.	గ్రామ మధ్య బజారుకు మట్టి తోలించుట.	1870/—	93—50
6.	గ్రామ దక్షిణపు బజారుకు మట్టి తోలించుట.	2740/—	137—00
7.	గ్రామ ఉత్తరపు బజారుకు మట్టి తోలించుట.	2170/—	108—50
8.	గ్రామ తూర్పు బజారుకు మట్టి తోలించుట.	1380/—	69—00
9.	చిన్నడొంకలో మురుగు కాల్వపై పుట్‌బ్రిడ్జి.	310/—	15—50
10.	4 కల్వర్టుల నిర్మాణము.	4000/—	200—00

ఆలూరు గోపాలరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
బోడిపాలెం పంచాయితి.

కచితము కచితము
తెలపచ్చలు
అప్పంకమీ ... పరుపురంగిన మా ప్రభ్యాతి SOMRAJI బందు. అందుచే ... మార్కులు. త్వరలోనే చర్మమును మామూలురంగును పొందును. ప్రచార నిమిత్తమ ఒక సీసావందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:
Western India Co., (V-N.)
P.O. Kattri Sirsi (Goya)

మైసూరు ప్రభుత్వము
స్టోర్సు కొనుగోలు శాఖ
నోటీసు
ఎస్.క్యు.ఆర్.నెం. P7/265/నవంబర్70
"బైనాకులర్ మైక్రోస్కోప్" సప్లయికై 29—12—70 తేదీ సా॥ 3 గంటల వరకు సీల్డు టెండర్లు, డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారిచే అందుకొనబడును. టెండర్లు పెట్టదలచినవారుదరఖాస్తు చేసి, డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారినుండి, టెండర్లు దాఖలు చేయుటకు అవసరమైన టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు దరఖాస్తులలోరాయంగా రు. 3 (మూడు రూపాయలు మాత్రము) పంపవలెను. ఈ డబ్బు టెండరు ఫారములు సెట్టు ఒకటికి నిర్ణయింపబడిన ఖరీదు. ఇది తిరుగు జమరాదు. టెండరు ఫారములు తేదీ 26—12—1970 నాడు 2 గంటల వరకు విక్రయింపబడును.
టెక్కులు, పోస్టేజిస్టాంపులు టెండరు ఫారము ఖరీదుక్రింద అంగీకరింపబడవు మరియు ఫారములు వి.పి.పి.గా పంపబడవు.
(ఏ ఆర్. రేవన్నప్ప)
ఫార్ డైరెక్టర్
స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంట్.

తిరుపూరు గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు
కృష్ణాజిల్లా, తిరువూరు గ్రామపంచాయితీకి చేతులతో కూడిన యస్ మోటార్ కుపన్ కుర్చీలు, 1970—71 సం॥కు చెత్తబండికి ఎడ్లను మరియు బండిలోకు మనిషితోపాటు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లను మరియు ఆర్. సి. సి. స్లాబులు మరియు బిర్రీలు మొదలైనవి రబ్బరుదిండుగుల సప్లయి చేయుటకు కోటేషన్లు తి: 30—12—70వ తేదీ బుధవారం సాయంత్రం గం 4—00 లవరకు ఈ క్రింద నంతకముచేసినవారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. పైన పేర్కొన్న టెండర్లు మరియు కోటేషన్లు అదే రోజు సాయంత్రం గం 4—30 లకు హాజరైన టెండరుదార్లు మరియు కోటేషనుదార్లు సమక్షములో తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.
తిరువూరు, (సం॥ బి.పరదరాజులు
తి: 14-12-70. కార్య నిర్వహణాధికారి.

రు.2750000 గెలపండి!
రాజస్థాన్ 1వ ప్రైజు ... 1000000
హర్యానా 1వ ప్రైజు ... 1000000
ఉత్తరప్రదేశ్ ... 750000
అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు మా వద్ద లభించును.
ఒక టిక్కెట్ రు. 1/- పోస్టేజి అదనం.
అన్ని రాష్ట్రముల 25 టిక్కెట్లు సెట్టు ఖరీదు రు. 35. పోస్టేజి ఉచితం.
ఎం.ఒ./పోస్టల్ ఆర్డరు పంపండి.
PRAMILA AGENCY
All States Authorised Lottery Dealers,
4, Kuppu Muttu Mudali St.
Triplicane, Madras-5.

మా మిత్రులకు మ
కొత్తనిబంధనలతో
రాజస్థాన్ స్టేట్
లాటరీ టిక్కెట్స్
త్వరలోనే వుంటాయి!
మొదట బహుమతి
రు. పది లక్షలు
డ్రా తేది: 1—1—71
టిక్కెట్ రు. 1/-

రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేది: 13—12—70
రు 5000 ప్రైజు నెం. జి. 913208
రు 500 (ప్రైజు పొందిన నెంబర్లు (7)
ఎ. 037801 ఎస్. 987443
బి. 502781 జి. 337429
జి. 676338 ఎ. 906555
డి. 904582
ప్రైజు నెంబర్లు ఇతర సీరీస్‌నందున్న ఒకటికి రు 50 వంతున 56 కన్‌సొలేషన్ ప్రైజులు.
ప్రైజుల్‌కి బహుమతి రు.5000/
పైన స్కూటరు టిక్కెట్టు నెం. ఎ. 566277
డైరెక్టర్ స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ
సామిల్లు డివిజన్—రాజమండ్రి
రంపపు రద్దు వేలము నోటీసు

ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా గవర్నమెంటు సామిల్లు రాజమండ్రి నందు కోత ద్వారా వచ్చెడు సుమారు 113.280 ఘ. మీ. [4,000 ఘ. అ. 80 మె.టన్నులు] రద్దు 18—12—70 తేదీ మధ్యాహ్నం 3—00 గంటకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు సామిల్లు డివిజన్, రాజమండ్రి నందు జిల్లా ఫారెస్టు ఆఫీసరువారిచే గావి, వారి అనుమతి పొందిన మరొకరిచే గాని బహిరంగముగ వేలము వేయబడును. నికర మైన సరుకు వివరము పాటక పూర్వము తెలియచేయబడును.
వేలమునందు పాల్గొనదలచినవారు, పాటకు పూర్వము రు. 1,000లు ధరావతు చెల్లించవలెను. పాటదారుడు పాట ముగిసిన వెంటనే ధరావతు గాక పాట మొత్తంలో 1/10వ వంతు చెల్లించవలెను. పాటదారుడు పాట యొక్క అంగీకార పత్రము అందిన 7 రోజుల లోగా మిగిలిన మొత్తము మరియు రు. 300 లు సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించి అగ్రిమెంటు చేయవలెను.
ఇతర షరతులు ఏమైనా జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి నుండి పొందవచ్చును.
సం॥ ఎ. హెచ్. మూస్వీ,
జిల్లా అటవీశాఖాధికారి, సామిల్లు డివిజన్, రాజమండ్రి.

ఆంధ్రాయూనివర్సిటీ, వాల్తేరు
టెండరు నోటీసు
No. A IV(8)/1835/70 Dt. 7-12-70

వాల్తేరు, ఆంధ్రా యూనివర్సిటి జీవ్వు సియం పోలు మూర్పులు, అభివృద్ధి పనులకు సీలువేసిన టెండర్లు 21—12—1970 తేదీ సా: 4 గంటల వరకు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరువారిచే స్వీకరించబడును. సెక్యూరిటీ, స్పెసిఫికేషనులు, వాటిఖరీదులు:గాను రు 4 లతో, దరఖాస్తు చేసి రిజిస్ట్రార్‌వారి నుండి పొందవచ్చును.
(వి. నరసింగరావు)
అసిస్టెంటు సెక్రటరీ అఫ్ లకపుంట్సు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు,
తేది: 7—12—1970.





రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేది: 14—12—70
రు 5000 ప్రైజు నెం. హెచ్. 997092
రు 500 ప్రైజు పొందిన నెంబర్లు (7)
. 186371 బి. 889009
సి. 342052 డి. 295792
. 292695 . 259902
జి. 288449
ప్రైజు నెంబర్లు ఇతర సీరీస్‌నందున్న ఒకటికి రు. 50 వంతున 56 కన్సోలేషన్ ప్రైజులు.
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ప్రజాస్వామ్యరక్షణకు కలిసికట్టుగా కృషి

రాజాజీ, కామరాజ్‌ల సంయుక్త ప్రకటన: రాజకీయపరిస్థితిపై 40నిమిషాలపాటు చర్చ

ప్రజాస్వామ్య రక్షణకు నిరంతరంగా కలిసి కృషి చేయాలన్న తమ కృతనిశ్చయాన్ని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి, సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్‌లు నేడు వ్యక్తం చేశారు.

శ్రీ కామరాజ రాజాజీలో నేటి ఉదయం 40 నిముషాల పాటు సమావేశం జరిపారు. ఈ సమావేశానంతరం రాజాజీ ఉభయ నాయకుల సంయుక్త కృషిని గురించిన ప్రకటనను విలేఖరులకు విడుదల చేశారు.

రాజాజీ గృహంలో ఈ సమావేశం జరిగింది. దాదాపు 8 సంవత్సరాల అనంతరం ఈ ఇరువురు నాయకులు మళ్ళీ నేడు కలుసుకున్నారు.

శ్రీ కామరాజ రాజాజీ ఇంటికి రాగానే కారుదిగి తన్నగా రాజాజీ చదువుకునే గదిలోకి వెళ్ళారు. రాజాజీ నవ్వుతూ కామరాజుకు స్వాగతం చెప్పి, చాలా కాలం తర్వాత కలుసుకున్నాం అని అన్నారు.

ఈ సమావేశం రహస్యంగా జరిగింది. విలేఖరులు లోపలికి రావడానికి అనుమతించలేదు. అంతే ఫొటోగ్రాఫర్‌లు ఫొటోలు తీసుకోవడానికి మాత్రం వీరు అంగీకరించారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై తాము చర్చలు జరిపినట్లు రాజాజీ చెప్పారు. 40 నిముషాల సమావేశం అనంతరం విరుదయులు బయటకు వచ్చారు. శ్రీ కామరాజ సెలవు తీసుకునే నిమిత్తమై రాజాజీ కామరాజ తిరస్సుపై కుడి హస్తం వుంచి ఆయనను ఆశీర్వదించారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై మేము చర్చించాము. ప్రజాస్వామ్య రక్షణకు కలిసి నిరంతర కృషి జరపాలని మేము కృతనిశ్చయులమైనాము అని రాజాజీ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ ప్రథమ సమావేశం తర్వాత మళ్ళీ చర్చలు జరుగ నున్నవా అని విలేఖరులు ప్రశ్నించగా, మళ్ళీ చర్చలు జరుప వలసిన అవసరం లేదు. పరిస్థితి గురించి కోపలసిన విషయం లేమీ లేవు అని రాజాజీ అన్నారు.

8 సంవత్సరాల క్రితం కామరాజ 60వ జన్మదినోత్సవంనాడు టి. ఎస్.సి.సి. ప్రధాన కార్యాలయం ఉన్న సత్యమూర్తి భవన్‌లో ఆయనను రాజాజీ కలుసుకుని పుష్పమాలాలంకృతుని చేశారు.

రాజాజీ, కామరాజుల మధ్య నేడు జరిగిన సమావేశానికి రాజకీయ పరిశీలకులు మంచి ప్రాముఖ్యతను ఇస్తున్నారు. 1954 లో అవడి కాంగ్రెస్ సభ తర్వాత రాజాజీ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత ఈ ఉభయ నాయకుల మధ్య రాజకీయ సంబంధమైన చర్చలేవీ జరగలేదు.

నేటి పరిస్థితులు ఉభయ నాయకులను సన్నిహితం చేసినవని స్వతంత్ర పార్టీ నాయకుడు అన్నారు. కమ్యూనిస్టులనుంచిదేశరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ అవశ్యకతను గురించి గత సంవత్సరంలాగా ఉభయ నాయకులు గట్టిగా చెబుతూ వచ్చారు.

అక్కోలో జరిగిన సంస్థా కాంగ్రెస్ మహాసభ, ఇటీవల సేలంలో జరిగిన స్వతంత్ర పార్టీ సభలతోను ఐక్య ప్రజాస్వామ్య సంఘటనను ఏర్పాటు చేయడానికి ఉభయపక్షాల ప్రయత్నాలను ఆమోదించడం జరిగింది.

నేడు రాజాజీ, కామరాజుల మధ్య జరిగిన సమావేశం ఈ ఐక్య సంఘటన సత్వరమే ఏర్పడేందుకు దారితీయగలదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఐక్య సంఘటన ఏర్పాటుకు ముందు అన్ని ప్రజాస్వామ్య ప్రతిపక్షాలు కలిసి పార్లమెంటులో కూటమిగా ఏర్పడవచ్చు. నేడు జరిగిన సమావేశంలో స్వతంత్ర పార్టీ నాయకుడు ఈ విషయం కొక్కి చెప్పినట్టు తెలుస్తున్నది.

రాజాజీ, కామరాజులు కలిగి కట్టుగా పని చేయాలన్న నిర్ణయం తమిళనాడులో డి. ఎం. కె. కు సవాలు కాగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. శ్రీ కామరాజుకు తనకు మధ్య మళ్ళీ సమావేశాలు జరగవలసిన అవసరం లేదని రాజాజీ నేడు చెప్పినా, ఈ ఉభయనాయకుల మధ్య సంప్రతింపులు కొనసాగగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

నేటి సమావేశం స్వతంత్ర పార్టీ, సంస్థా కాంగ్రెస్ కార్యకర్తలకు మంచి ఉత్సాహం కలిగించింది. రాజాజీ, శ్రీ కామరాజులు ఇద్దరూ ఒకే వేదికపై ప్రసంగించే ఏర్పాట్లు చేస్తే త్వరలో పెద్ద బహిరంగ సభ ఏర్పాటుకాగలదని తెలుస్తున్నది.

—:o:—

పశ్చిమబెంగాల్ గవర్నరు అస్వస్థత

న్యూఢిల్లీ, డిసెంబరు 15: ప్రస్తుతం ఇక్కడ వున్న పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ఎస్. ఎస్. ధవన్ అస్వస్థులైనారు. గొంతు నొప్పి, ఇన్‌ఫ్లుయంజా బారితో రాష్ట్రపతి భవనంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. రాష్ట్రపతి డిప్యూటీ సర్జన్ డాక్టర్ ఆర్. కె. ఛోగ్రా వీరికి చికిత్స చేస్తున్నారు.

గెరిల్లాపోరాటం

శ్రీకాకుళం నక్సలైట్ల నిర్ణయం

విశాఖపట్నం, డిసెంబరు 15: గెరిల్లా యుద్ధ విధానంపై నక్సలైటు ఉద్యమం ఇక సాగుతుందని శ్రీకాకుళం మార్క్సిస్టు, లెనిన్టు ప్రాంతీయ సంఘంవారు పేర్కొన్నారు. 15 పుటలు గల కరపత్రాన్నివారు ప్రచురించారు. సాయుధ విప్లవం సాగించడానికి బలాల పునర్నిర్మాణం జరుగుతున్నదని పేర్కొన్నారు.

ఈ బలాల పునర్నిర్మాణ కార్యక్రమం పూర్తి అయేవరకు అజ్ఞాతంలో ఉన్న నాయకులు నేలదండవలసిదిగా కోరారు.

గతంలో వ్యూహాలకు సంబంధించిన కొన్ని పొరపాటులు జేయడం జరిగిందన్నారు. అయితే తప్పులు చేయడం ద్వారానే గుణపాఠాలు నేర్చుకోవడం జరుగుతున్నదన్నారు.

గత సంవత్సరం కాలంలోను చాలామంది నక్సలైటు నాయకులు అరెస్టు కావడం, మరణించడంవల్ల జిల్లాలో నక్సలైటు ఉద్యమం తగ్గిందని అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

—:o:—

విమానాశ్రయాల నిర్వహణ సంస్థ ఏర్పాటుకై బిలు: కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: విమానాశ్రయ నిర్వాహక సంస్థలను ఏర్పాటు చేసే బిల్లును కేంద్రమంత్రి వర్గం నిన్న ఆమోదించింది.

బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసు విమానాశ్రయాల నిర్వహణా బాధ్యతను ఈ సంస్థకు అప్పజెబుతారు.

బ్రిటిష్ సంస్థ పద్ధతిలో ఇటువంటి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థనుఏర్పాటు చేయాలని శ్రీ జె. ఆర్. డి. తాతాఅధ్యక్షతన గల పరిశీలక సంఘం లోగడ సిఫార్సుచేసింది.

54 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ విమానాశ్రయాల విస్తరణ చర్యలు గైకొనాలని గూడా తాతా సంఘం సిఫార్సు చేసింది.

పార్లమెంటు ప్రస్తుతసమావేశంలో బిల్లును ప్రతిపాదించబోరని తెలుస్తున్నది.

రాష్ట్రంలో 15మంది ఐ.ఎ.ఎస్. అధికారులపై ప్రభుత్వదర్యాప్తు

శాసనసభ్యులలో ముఖ్యమంత్రి వివరణ: అధికారులపట్ల వెల్లడించడానికి నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15:— రాష్ట్రంలో 15 మంది ఐ. ఎ. ఎస్. అధికారులపైన అవినీతి, అధికార దుర్వినియోగ ఆరోపణలు ఉన్నాయని, వాటిపై విచారణ జరుగుతున్నదని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసన మండలిలో శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అయితే ఈ అధికారులెవరని తాత్కాలికంగా పదవి నుండి తొలగించడం జరగలేదని, వీరిలో కొందరు సచివాలయంలో ప్రభుత్వ ఉన్న కార్యదర్శులుగా, మరి కొందరు ప్రభుత్వ శాఖాధిపతులుగా ఉన్నారని, కొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబు చెబుతూ ముఖ్యమంత్రి తెలియ జేశారు.

ఈ అధికారుల పేర్లను, వారు నిర్వహిస్తున్న పదవుల వివరాలను తెలియజేయడం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని, ముఖ్యమంత్రి మరి కొన్ని ఉపప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

అయితే ఈ అధికారులలో తమ బంధువులెవ్వరూ లేరని, ప్రభుత్వం నిష్పాక్షికంగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటుందని, శ్రీ బ్రహ్మానందరెడ్డి సభ్యులకు హామీ ఇచ్చారు.

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ అధికారుల పేర్లను వెల్లడించాలని, అప్పుడే వీరిపైగల ఆరోపణల విషయంలో తమకు తెలిసిన సమాచారాన్ని అందివ్వడానికి ప్రజలకు వీలు కలుగుతుందని శ్రీ వి.రామారావు అన్నారు.

వారి పేర్లను వెల్లడించడం మంచిది కాదని, ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

శ్రీ వి. రామారావు : పేర్లను వెల్లడించడం వల్ల వచ్చే ముప్పు ఏమిటి ?

ముఖ్యమంత్రి : వారిపై విచారణ పూర్తి కాకముందే పేర్లను వెల్లడించడం భావ్యం కాదు. పరిపాలనా శ్రేయస్సు దృష్ట్యా కూడా యిది సమర్థనీయంకాదు.

శ్రీ వి. రామారావు : లోగడ కొందరు ఐ. పి. ఎస్. అధికారులపై యిటువంటి ఆరోపణలే వచ్చినప్పుడు వారి పేర్లను సభకు తెలియ జేయడం జరిగింది. ఇప్పుడు వీరి విషయంలో మరొక పద్ధతి ఎందుకు అవలంబిస్తున్నట్లు ?

శ్రీ గంటూరు బాపనయ్య : ఈ 15 మంది అధికారులు యింకా పదవులలోఉన్నారా? ఎవరినైనా తాత్కాలికంగా పదవి నుండి తొలగించడం జరిగిందా ?

శ్రీ జాపూడి యజ్ఞనారాయణ : ఈ అధికారులను తాత్కాలికంగా పదవిలో నుండి తొలగించినప్పుడే వారికి వ్యతిరేకంగా సాక్ష్యం వస్తుంది.

ముఖ్యమంత్రి : ఎవ్వరిని తాత్కాలికంగా పదవి నుండి తొలగించడం జరగలేదు.

వి. రామారావు : ఇందులో ఎందరు సచివాలయంలో పని చేస్తున్నారు ? ఎందరు ప్రభుత్వ శాఖాధి పతులుగా ఉన్నారు ?

ముఖ్యమంత్రి : కొందరు సచివాలయంలో ఉపకార్యదర్శులుగా ఉన్నారు. మరి కొందరు ప్రభుత్వ శాఖాధిపతులుగా ఉన్నారు.

వి. రామారావు : ఎవరు ఏ పదవిలో ఉన్నారో స్పష్టంగా చెప్పండి.

ముఖ్యమంత్రి : ఇందుకు కొంత వ్యవధి కావాలి.

వి. పి. రాఘవాచారి : వారిని యింతకు ముందు ఉన్న పదవుల నుండి మరొక పదవికి బదిలీ చేయడం వల్ల ఏమీ ప్రయోజనం ఉండదు. వారు నిర్వహిస్తున్న పదవుల వివరాలు తెలపాలి.

సభ్యులు కోరిన సమాచారాన్ని సభకు సమర్పించవలసిందని, సభాధ్యక్షుడు శ్రీ పీడతల రంగారెడ్డి ముఖ్యమంత్రిని ఆదేశించారు.

ముఖ్యమంత్రి : ఏ విషయంలోనండీ ?

వి. పి. రాఘవాచారి, వి. రామారావు : సభాధ్యక్షుడు ఒకసారి రూలింగ్ యిచ్చాక మళ్ళీ వివరణలు కోరడం సరికాదు.

అధ్యక్షుడు : ఈ విషయంలో ముఖ్యమంత్రి ఏమి చెబుతారో మొదట వింటాము.

ముఖ్యమంత్రి : నేను యిప్పుడు ఆ అధికారులు నిర్వహిస్తున్న పదవుల వివరాలు తెల్పితే వారిని కనుక్కోవడం చాలా సులభం. విచారణ జరుగుతున్నది. అది ఎట్లా జరుగుతుందో చూద్దాము. ఇప్పుడే వివరాలలోకి పోవడం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదు. అధ్యక్షుడు తాము యిచ్చిన రూలింగ్‌ను పునఃపరిశీలించాలని మనవి చేస్తున్నాను.

అంతటితో ఈ విషయాన్ని అలా వదలివేయడం మంచిదని, అధ్యక్షుడు సభ్యులకు సలహా ఇచ్చారు.

హక్కుల తీర్మానం

సభాపతి తీర్పు వాయిదా

హైదరాబాదు, డిసెంబరు 15:—రోడ్డు రవాణా సంస్థ ఆదు వ్యయాలు, వివేదికలు, వార్షిక నివేదికలు సభవారికి సమర్పించడంలో జాప్యం జరిగిందని పేర్కొంటూ శ్రీయుతులు వానిశాల గోపాలకృష్ణయ్య (ఇండి), బద్రి విశాల్‌పిట్టీ (ఎస్. ఎస్. పి) ప్రతిపాదించిన రెండు హక్కుల తీర్మానాలపై శాసన సభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు తమ తీర్పును వాయిదా వేశారు.

రాజాజీ వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

మైనర చర్య గైకొనబడోవడం జరిగినప్పుడు సుప్రీం కోర్టు అభిప్రాయం తెలుసుకొనే అధికారం రాష్ట్రపతికి ఉపదని, శ్రీ రాజగోపాలాచారి అనారు. ఈ అధికారం ప్రస్తుత పరిస్థితుల్లో ఒక కర్తవ్యమైందని, ఆ కర్తవ్య నిర్వహణలో రాష్ట్రపతి విఫలమైనారని, ఆయన చెప్పారు. ప్రభుత్వ నిర్వాహకుడు తనకు గల అధికారాని అవసరసమయంలో వుపయోగించుకొనాలని, ఆయన అనారు.

నాగ్పూనాలను రద్దు పరుస్తూ రాజ్యాంగంలోని 366(22) అధికరణం క్రింద సంస్థానాధీశులకు పెడిపిడిగా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం వ్యక్తులకు వ్యతిరేకంగాఉత్తర్వులు చేసేటప్పుడు పాటించవలసిన సమాజ న్యాయ సూత్రాలను విస్మరించిందని, ఆయన చెప్పారు

సంస్థానాధీశులకు భరణాలు నిరాకరించడానికి రాజ్యాంగ సవరణ కూడా రాజ్యాంగ విరుద్ధమనుట అర్థం, సుప్రీం కోర్టు తీర్పులో వుపాదని, ఆయన హెచ్చరించారు.

బీహార్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

పట్నా, డిసెంబరు 15: బీహార్ రాష్ట్రంలో పదినెలలుగా శ్రీ దరోగా రాయ్ నాయకత్వాన అధికారంలోఉన్న కొత్తకాంగ్రెసు ఖుశ్ర

ఆంధ్ర పచిత్ర
వారపత్రిక
చదవండి!

వైద్యనిపుణుల రాక

నర్మ స్త్రీయులు, ఆస్తి నర
ముల బలహీనత నిపుణులు

ప్రఖ్యాత సిద్ధ వైద్యులు, Dr. R. V. రాజన్ గారు. R. M. P. (Ind) S.M.P. కీలక కేంద్రములు నాకు మన్నారు. నాయర, లోపల ఉన్న, మేహమువ్యాధులు, నపుంసకత్వం, ఆస్మా, దగ్గు, రొమ్ము, కాసం, నరమండల బలహీనత, ధాతు బలహీనత, శీఘ్ర పతనం లేనివారు, వెంటనే మా వైద్యులను సంప్రదించండి లేదా వ్రాయండి.

కార్యక్రమ వివరములు

ప్రతి నెల	నివాస స్థలం
9 నుండి 12	బొంబాయి— శారదా భవన్, మాటుంగ, బొంబాయి—19
14	ఆదోని— ఇంద్రభవన్, (బస్ స్టాండ్ సమీపం)
15	బళ్లారి— మీనాక్షి లాడ్జి (బ్రాహ్మణవీధి)
16	అనంతపూరు— రాయల్ రిక్రియేషన్ రూము (బస్‌స్టాండ్‌దగ్గర)
17	కడప— లాడ్జి ద్వారక (కలెక్టరేట్ ఆఫీస్ రోడ్డు)
18	కర్నూలు— సంధ్య బూరిక్ లాడ్జి (పార్క్‌రోడ్)
19	హైదరాబాద్— తాజమహల్ హోటల్ (కింగ్‌కోటి)
20	కాకినాడ— ఉడిపిలాడ్జి, తిలక్‌వీధి
21	రాజమండ్రి— శాంతి నివాస్ (మెయిన్ రోడ్)
22	తాడేపల్లిగూడెం— శాంతి నివాస్, (రైల్వేస్టేషన్ ఎదురుగా)
23	విజయవాడ— వెండర్ కేఫ్ (సామరాంగ్ చౌక్)
24	గుంటూరు— ఉడిపి కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్
25	చీరాల— జీవన్ లాడ్జి
26	ఒంగోలు— హోటల్ అభిలాష్ (బస్‌స్టాండ్ దగ్గర) మెయిన్‌రోడ్
27	నెల్లూరు—శ్రీకోమలలాడ్జి (జె.జి.వీధి)

సంప్రదించవలసిన వేళలు: ఉ. 8 నుండి సా. 4 వరకు

సంప్రదించుటకు ఫీజు రు. 3—00.

Karthikeya Vaidya salai
PALNI P.O. (Tamil Nadu)

బెంగాల్ గవర్నర్ ధావన్‌ను తొలగించాలి

లోక్‌సభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యుల పిజిపి: రాష్ట్ర పరిస్థితిపై ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధవాన్‌ను బెంగాల్ నుంచి తొలగించాలని నిన్న లోక్‌సభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

బెంగాల్‌లో దౌర్జన్య చర్యల నిరోధానికి ప్రవేశపెట్టిన రెండు చట్టాలను ఉపసంహరించాలని మార్క్సిస్టుపార్టీ ప్రతిపాదించిన తీర్మానంపై నిన్న చర్చ తిరిగి ప్రారంభమైనప్పుడు కమ్యూనిస్టేతర సభ్యులు పైవిధంగా చెప్పారు.

ఈ తీర్మానంపై రెండు వారాల క్రితం చర్చ జరిగింది.

శ్రీ బలరాజమదోక్ (జనసంఘం) మాట్లాడుతూ, బంగాల్‌లో కమ్యూనిస్టులు దౌర్జన్య చర్యలను రెచ్చగొడుతున్నారని బెంగాల్‌లో ప్రస్తుత పరిస్థితి కొనసాగడానికి కేంద్రానిదే పూర్తి బాధ్యత అని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోనిదే ఏ నివాస్యకూ నిజమైన పరిష్కారం లభించదని బెంగాల్‌లో గవర్నర్‌గా ఉన్న ధవాన్ కమ్యూనిస్టు అనుకూలుడుగా అక్కడ ఎన్ని శాసనాలు ప్రవేశపెట్టినా ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

శ్రీమతి సుచేతకృపలాని (నిండా కాంగ్రెస్) మాట్లాడుతూ బెంగాల్‌లో పక్కలైన్ల చర్యల పట్ల ఆందోళన [illegible] నూర్గిన్ [illegible] పక్కలైట్లను రెచ్చగొడుతున్నారన్నారు.

బెంగాల్‌లో పోలీసులు కూడా అణువణువు [illegible] ఇక పరిస్థితి. పోలీసుల అనువు [illegible] కుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, పరిస్థితి [illegible] ఎంగా ఉన్నదనడంలో ఏ సందేహంలేదని, అందువల్లనే పోలీసులు ఒత్తిడికి [illegible] ప్రవర్తించలేని ఆమె చెప్పారు.

శ్రీ ఎస్. కె. పుచ్చా (స్వతంత్ర) మాట్లాడుతూ బెంగాల్‌నుంచి శ్రీ ధవాన్‌ను వెనుకకు పిలిపించాలని పరిపాలనానుభవం కలిగిన మరో కమ్యూనిస్టేతర అక్కడ గవర్నర్‌గా నియమించాలని సూచించారు.

బెంగాల్‌లో పరిపాలనయంత్రం స్తంభించిపోయినదని, ఎమూలువరిస్థితులలో అయితే ఇప్పుడు ప్రవేశపెట్టిన రెండు కొత్త శాసనాలను ఎవరూ సమర్థించేవారుకాదని, కాని ప్రస్తుతమున్న పరిస్థితిలో ఈ శాసనాలు అవసరమైనవని చెప్పారు.

మార్క్సిస్టులు అధికారంలోవుండగా ప్రారంభించిన దౌర్జన్య చర్యలు ఇప్పుడు వారికే ఎదురుకొడుతున్నట్లు ఆయన అన్నారు.

శ్రీ ఎస్. ఎస్. ఖండరే (కొత్త కాంగ్రెస్) మాట్లాడుతూ బెంగాల్‌లో ఎర్పడిన ప్రస్తుత పరిస్థితికి మార్క్సిస్టులు వారి నాయకుడైన జ్యోతిబాసు కారకులని నిశితంగా విమర్శించారు.

నక్సలైట్లను వెనకనుంచి ప్రోత్సహిస్తున్నారు బెంగాల్ ప్రజలలో వ్యాప్తి చెందుతున్నదని, కాని పోలీసులు కూడా దౌర్జన్య చర్యలకు దిగడంతో రాష్ట్ర ప్రజలలో గందరగోళం నెలకొని తెగింపు చర్యలకు పాల్పడుతున్నారని శ్రీ సమర్‌గుహ (పి. ఎస్. పి.) అన్నారు.

కనిపిస్తే కాల్చి చంపు అని ప్రభుత్వం చేసిన ఉత్తర్వుల ఫలితంగా బెంగాల్‌లో పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదని ఆయన హెచ్చరించారు.

శ్రీ జ్యోతిబాసు లోగడ రాష్ట్ర హోం మంత్రిగాఉన్నప్పుడుఅప్పటికినిర్బంధంలోవున్న 3 వేల మందిని విడుదలచేయడం జరిగిందని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

కలకత్తాలో రవుడీలను, సంఘ వ్యతిరేక శక్తులను, నేరస్తులను అణచివేయడంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మార్కెటింగ్ కమిటీల సభ్యుల నామినేషన్

తప్పుకాదని మంత్రి వివరణ: బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 14: ఆంధ్ర ప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తుల, పశుగణాల) మార్కెట్ సవరణ బిల్లును దిగువ సభ ఆమోదించిన రీతిలో రాష్ట్ర శాసన మండలి నేడు ఆమోదించింది. మార్కెటింగ్ వ్యవహారాల మంత్రి శ్రీరామచంద్రరావు కల్యాణి బిల్లును ప్రతిపాదించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ కె. రోశయ్య మాట్లాడుతూ చట్టాన్ని అమలు జరిపే ముందు ఆంధ్ర ప్రాంతం మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు.

మార్కెటింగ్ కమిటీల సభ్యులను నామినేట్ చేయడం కాకుండా ఎన్నుకోవాలని ఆయన సూచించారు.

అవసరమయిన సౌకర్యాలు కల్పించకుండా రుసుములు పెంచే హక్కు ప్రభుత్వానికిలేదని శ్రీ జె. యజ్ఞనారాయణ (జనసంఘం) అన్నారు. శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వ) శ్రీ ఎం. గిరిధరపాళ్కూడా చర్చలో పాల్గొన్నారు.

సంఘాలకు సభ్యులకు నామినేట్‌చేయటంలో తప్పేమీలేదని మంత్రి సమాధానమిచ్చారు.

కాంగ్రెసులో ఉంటూనే సిద్ధాంతాలకై కృషి

సహచరులకునవల్ కిశోర్‌విజపి: గుజరాత్‌లో కాంగ్రెసునుండి మరికొందరి రాజీనామాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 15: లక్నో ఎ.ఐ.సి.సి. రాజకీయ తీర్మానాలతో అసంతృప్తి చెందిన పార్టీ సహచరులు పార్టీని వదలి వెళ్లరాదని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుకు చెందిన సీనియర్ పార్లమెంటు సభ్యుడు శ్రీ నవల్ కిశోర్ మొన్న విజ్ఞప్తి చేశారు. పార్టీలోనే ఉంటూ వారు తమ సిద్ధాంతాల కొరకు ఒత్తిడితో కృషి చేయాలని ఆయన కోరారు.

గుజరాత్ మిత్రుల చిత్తశుద్ధిని తాము హర్షిస్తున్నామనీ, అయితే వారు మంత్రి మండలి నుండి రాజీనామా చేశారనీ, పార్టీ నుండి వెళ్లిపోవాలని ఆలోచిస్తున్నారనీ తెలిసి విచారిస్తున్నామనీ ఆయన అన్నారు.

ఇది సరియైన పద్ధతి కాదనీ, పార్టీలోనే ఉండి తాము నమ్మిన సిద్ధాంతాలను సహచరులకు నచ్చచెప్పటానికి ప్రయత్నించి పనిచేయాలనీ ఆయన అన్నారు. పార్టీలో ప్రజాస్వామ్యానికి బలం చేకూరగలదనీ ఆయన అన్నారు. పార్టీ వైఖరిలో మార్పు తీసుకొని రావటానికి పార్టీలో వుంటూనే పోరాటం సాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లక్నోతీర్మానం తమకుకూడా సంతృప్తి కలిగించిందనీ, అయితే పార్టీలో ఉంటూనే క్రమ శిక్షణతోకాంగ్రెస్ సిద్ధాంతాల కొరకు కృషి చేయగలమనీ శ్రీ నవల్‌కిశోర్ అన్నారు. అవకాశ ప్రక్కన చూచినా, పరిస్థితి అసంతృప్తి కరంగానే ఉందని, కొత్తకాంగ్రెస్, కమ్యూనిస్టులతో డి. ఎం. కె.తో, ముస్లింలీగ్‌తో పొత్తు కలవటం దేశానికి హానికరమని ఆయనఅన్నారు.

'అందువల్ల పార్టీలోనే ఉంటూ రాబోవు రోజుల్లో లక్నో తీర్మానం ఏ రూపం ధరించగలదో చూద్దాం అని ఆయన తమ సహచరులకు చెప్పారు. ఒక్కకోల్పాయి తొందరపడి ఏ చర్య తీసుకోవలదని శ్రీ నవల్ కిశోర్, శ్రీ మహాబాయ్‌షా మిత్రులు పార్టీ సహచరులకు విజ్ఞప్తి చేశారు.

ఇదిలా వుండగా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పలుగురుకాంగ్రెస్ శాసన సభ్యులు మన్న గుజరాత్‌లో మంత్రి పదవుల నుండి వైదొలగిన పార్టీ సహచరులను బహిరంగంగా బలపరిచారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో అభివృద్ధి సంధకమైన పొత్తు కుదుర్చుకోవటానికి పార్టీచేస్తున్న ప్రయత్నాన్ని బట్టబయలు చేయటంలో ముందుకు వచ్చినందుకు, గుజరాత్ మంత్రి మండలి నుండి వైదొలగిన శ్రీ జస్వంతమెహతా, శ్రీ విమన్‌భాయ్ పటేల్‌లను అభినందిస్తూ ముగ్గురు కాంగ్రెస్ శాసన సభ్యులు టెలిగ్రాంలు పంపించారు. వీరి పేర్లు శ్రీ ముంతాజ్ మహమ్మద్‌ఖాన్, శ్రీ సుబేదార్‌సింగ్, మాజీ ఉపమంత్రి శ్రీమతి సియాదులారి.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన మరో కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ ఎస్.పి. సిదారా నేడు ప్రకటన చేస్తూ గుజరాత్ మంత్రుల రాజీనామాలపై కాంగ్రెస్ అధ్యక్షురాలి పేరిట వెలవడిన వ్యాఖ్యల విషయంలో తీవ్రమైన అసంతృప్తి వెల్లడించారు.

గుజరాత్ మంత్రుల రాజీనామా ఉత్తరప్రదేశ్‌లో పార్టీ కార్యకర్తల కనీకులకు విభ్రాంతి కలిగించగా శ్రీ నిజలింగప్ప వారు రాజీనామా చేయటాన్ని "పీడవిరగడై పట్టు; పార్టీ పనిచేసినట్లు కనిపిస్తున్నదని శ్రీ సిదారా అన్నారు.

ఇలాంటి అభిప్రాయాలు ప్రకటించటం వల్ల పార్టీ ఒక చిన్న గ్రూపు స్థాయికి తగ్గిపోగలదనే విషయం శ్రీ నిజలింగప్పకు తెలియజేయబడవలసి ఉందని ఆయనఅన్నారు.

పార్టీ అధ్యక్షుడు, అదే పద్ధతిలో గల నాయకులూ అలాంటి దోరణి మానుకోవాలని పార్టీ కార్యకర్తలు చెప్పవలసిన తరుణం వచ్చిందని ఆయన అన్నారు.

ఇదిలా ఉండగా పార్లమెంటు సభ్యుడు కాంగ్రెస్ నాయకుడు అయిన శ్రీ మనూభాయ్‌షా నేడు భావనగర్ (గుజరాత్)లో జరిగిన ఒక పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ లక్నో ఏ. ఐ. సి. సి. రాజకీయ తీర్మానం ఆమోదించబడిన పిదప పార్టీలో ఉండటం అసాధ్యమైపోయిందని అన్నారు.

కాంగ్రెస్ నాయకత్వం సిద్ధాంత రహితమైన విధానాలను అలంబిస్తున్నదని విమర్శిస్తూ శ్రీ షా లక్నో తీర్మానపు లక్ష్యం భారత్‌ను గానీ, ప్రజాస్వామ్యాన్ని గానీ, రక్షించటంకాదనీ, ఇందిరా హటావో అనే ఒకే అంశంతో కూడిన కార్యక్రమం అనీ అన్నారు.

లక్నో తీర్మానం గాంధినగర్ కాంగ్రెస్ మహాసభలు ఆమోదించిన పది అంశాల కార్యక్రమానికి విరుద్ధమనీ, అంతేగాక ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక వ్యవస్థలకు చెందిన ప్రాథమిక సిద్ధాంతాలకే విరుద్ధమైనట్టిదనీ ఆయన అన్నారు.

నిన్న ప్రభుత్వ భవనాలు దేశ శ్రేయస్సుకన్న వ్యక్తి శ్రేయస్సునే ఎక్కువగా ఉంచాలనే ఆలోచనలు మున్నగువాని నుండి జన్మించినదే ఒక అంశం కార్యక్రమం అనీ, పీడిత ప్రజల ఉద్ధరణకు

మిగతా 4 వ పేజీలో

ఆసియన్ కిరీటం వాలు:

పాకిస్తాన్—థాయ్‌లాండ్ హాకీ పోటీ డ్రా

బాంకాక్, డిసెంబరు 15: అక్కడ ఆసియన్ క్రీడోత్సవాల సందర్భంగా నేడు తాయ్‌లాండ్—పాకిస్తాన్‌ల మధ్య జరిగిన హాకీ పోటీ డ్రా అయింది. అట్టుకూడా స్కోరు చేయలేదు. ఒలింపిక్ చాంపియన్స్ అయిన పాకిస్తాన్ థాయ్‌లాండ్ జట్టుపై సంపూర్ణ ఆధిక్యత చూపలేక పోయింది.

అంతర్జాతీయ హాకీ పోటీల్లో పాల్గొనడం థాయ్‌లాండ్ ఆటగాండ్రకు కొత్త అయినప్పటికీ వారు మంచి ప్రావీణ్యత చూపించారు.

జట్టులోనివారి పేర్లు: పాకిస్తాన్: సలీం సెన్నాని, ఆస్కర్‌దాస్, రియాజుద్దీన్ మొహమ్మద్ సమీరాజపుట్, రియాజ్ అహ్మద్ పేకి, మహమ్మద్ ఎ ఖాన్, రాజపుట్ ఖలీద్ మహమ్మద్, ఇష్లాముద్దీన్‌సిద్దిక్కి, రషీద్‌పతాన్ మహమ్మద్ అసాద్‌మాలిక్, షనాఉల్లాపాకి.

థాయ్‌లాండ్: వినయ్‌సిరికాక్, చిరోజిముల్ కంట్, పినిట్‌సోరాజిమంగ్, ప్రవిన్‌పుబాదత్ పురక్, రామక్‌సిత్తాథాంగ్, థాయ్‌యుమిన్, సుతుమసోలాసాపింగ్, అనానఅనంతచోట్ సురానన్‌కిట్టిపానితయూ, బెరోన్‌ఆనీరత్, ఆల్‌ఇంబారన్.

పిస్టల్ షూటింగ్‌లో జపాన్‌కు రెండు స్వర్ణ పతకాలు

పిస్టల్‌షూటింగ్ పోటీలలో జపాన్‌కు నేడు స్వర్ణపతకాలు లభించినవి.

వాటర్‌పాల్ మేమోరియల్ పోటీలో భారత్ జట్టు ఇరాన్‌ను 6—3 స్కోరుతో వోడించింది. ఆట ప్రథమార్థంలో స్కోరు 5—1 నిన్న రాత్రి జరిగిన బాస్కెట్‌బాల్ పోటీలో ఫిలిప్పీన్స్ జట్టు భారత్‌ను 97—79 స్కోరుతో ఓడించింది. ఆట ప్రథమార్థంలో స్కోరు 49—45.

మారథన్ పోటీలో జపాన్‌కు స్వర్ణపతకం

మరథన్ పోటీలో జపాన్‌కు చెందిన కింజి కిమిహారా స్వర్ణపతకం పొందాడు. 26 మైళ్ళ పోటీని అతడు 21 గంటల 21 నిముషాలలో పూర్తి చేశాడు.

కింజికిమిహారా ఒలింపిక్ మరథన్ పోటీలో రజత పతకం పొందిన వ్యక్తి.

పురుషుల బాడ్మింటన్‌లో ఇండోనేసియాకు స్వర్ణపతకం

ఆసియా ఆట పోటీలలో పురుషుల బాడ్మింటన్‌లో ఇండోనేసియా థాయిలాండ్‌ను 3—2 స్కోరుతో వోడించి స్వర్ణపతకం గెలుపొందింది.

స్త్రీల స్విమ్మింగ్‌లో జపాన్‌కు చెందిన సుచియు ఎనోకాకు స్వర్ణపతకం లభించింది. కుసిసుజుకికి రజతపతకం, ఫిలిప్పీన్స్‌కి చెందిన లోటతాల్‌గ్రాసాద్ కాంస్య పతకం పొందింది.

పురుషుల స్ప్రింగ్‌బోర్డు డైవింగ్‌పోటీలో జపాన్‌కు చెందిన ఆకాకికోవాకు స్వర్ణపతకం లభించింది. ఇండోనేసియాకు చెందిన బిల్లీ గుమ్మాక్ రజతపతకం, దక్షిణ కొరియాకు చెందిన సాంగ్‌జీవాంగ్‌కు కాంస్య పతకం లభించినవి. పురుషుల 200 మీటర్ల పోటీలో థాయ్ లాండ్‌కు చెందిన ఆనత రాన్నాపాల్ స్వర్ణపతకం పొందాడు. సింగపూర్‌కు చెందిన కనాగాసబీ రజితపతకం, జపాన్‌కు చెందిన పోషిద్ జిన్నా కాంస్య పతకం పొందారు.

4 వేల మీటర్ల సైక్లింగ్‌లో జపాన్‌కు చెందిన ఒనోకెనిచి స్వర్ణపతకం పొందాడు. దక్షిణకొరియాకు చెందిన జాంగ్‌హుయాన్‌కు రజత పతకం, థాయ్‌లాండ్‌కు చెందిన సురియా సిర్కికి కాంస్య పతకం లభించాయి.

డెకతాన్ పోటీలో భారత్‌కు రజితపతకం

డెకథాన్ పోటీలో జానిషిబవిజాకా (జపాన్)కు స్వర్ణపతకం, ఎల్. ఎం. ఎస్. పెట్టి (భారత్)కు రజితపతకం, తైవాన్‌కు చెందిన ఇరిగోసెర్‌కు కాంస్యపతకం లభించాయి.

పురుషుల 100 వందమీటర్ల ఫ్రీస్టైల్ ఈత పోటీలో దక్షిణ కొరియాకు చెందిన సోహోయన్ స్వర్ణపతకం పొందాడు.

స్త్రీల 200 మీటర్ల ఫ్రీస్టైల్ ఈత పోటీలో జపాన్‌కు చెందిన యోషి నిషిగా స్వర్ణపతకం పొందినది.

200 మీటర్లు పురుషుల బ్రెస్ట్ స్ట్రోక్ ఈత పోటీలో జపాన్‌కు చెందిన నోబుటకాట గుచి కొత్త రికార్డు స్థాపించడం. 2.8 సెకండ్లతో పోటీ పూర్తి చేశాడు. ఫిలిప్పీన్స్‌కు రజిత పతకం, కాంబోడియాకు కాంస్య పతకం లభించినవి.

స్త్రీల 4 X 10 మీటర్ల మెడలే ఫ్రీస్టైల్ పోటీలో జపాన్‌కు స్వర్ణ పతకం లభించింది. సింగపూర్‌కు రజిత పతకం, తైవాన్‌కు కాంస్యపతకం లభించినవి.

14వ రోజు సాయంత్రం వరకు ఆసియా దేశాలకు లభించిన పతకాల వివరాలు ఇవి:—

	స్వర్ణ	రజత	కాంస్య
జపాన్	47	30	11
ఇరాన్	9	6	3
కొరియా	5	6	12
భారత్	—	5	8
తాయ్‌లాండ్	2	8	5
ఇజ్రేల్	2	4	4
సింగాపూర్	2	1	0
తైవాన్	1	4	6
ఇండోనేసియా	1	2	3
బర్మా	1	0	3
ఫిలిప్పీన్స్	0	5	6
సింగపూరు	0	2	6
పాకిస్తాన్	0	0	4
మలేసియా	0	0	3
దక్షిణ వియత్నాం	0	0	1
కంబోడియా	0	0	1

గుజరాత్—బరోడాల మధ్య రంజీ క్రికెట్ పోటీ డ్రా

అహ్మదాబాద్, డిసెంబర్ 15: అక్కడ గుజరాత్, బరోడాజట్ల మధ్య జరుగుతున్న రంజీక్రికెట్‌పోటీ మొదటిపోరిగా నిన్న డ్రాతో అంతమయింది. అంతే కాకుండా మొదటి ఇన్నింగ్స్‌లో రెండుజట్లకూడా సమానమైన స్కోరు (271) సాధించాయి. రంజీట్రోఫీ చరిత్రలో మొదట ఇన్నింగ్స్‌లో "టై" కావడం ఇదే ప్రథమం. స్కోరు: గుజరాత్ 271,6 వికెట్లకు 133. బరోడా 71,1 వికెట్లకు 19

మహారాష్ట్రకు పశ్చిమ మండలం ఛాంపియన్‌షిప్

రాజకోట, డిసెంబర్ 15: ఇక్కడ మహారాష్ట్ర, సౌరాష్ట్ర జట్ల మధ్య జరగుతున్న రంజీ ట్రోఫీ పశ్చిమ మండలం క్రికెట్ పోటీలో మహారాష్ట్ర జట్టు నిన్న గెలుపొంది పశ్చిమ మండలం ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నది. మహారాష్ట్ర జట్టు సౌరాష్ట్ర ఇన్నింగ్స్ మూడు పరుగుల లేదాతో ఓడించింది.

పశ్చిమ మండల రంజీ ట్రోఫీ పోటీలో మహారాష్ట్రకు 2 పాయింట్లు, బొంబాయికి 26 పాయింట్లు వచ్చినవి

250 మందితో పడవ మునక

కటక్కాటక్, డిసెంబరు 15: దక్షిణకొరియా పడవ ఒకటి ఇవాళ తూర్పు తైవాన్ సముద్రంలో మునిగిపోయింది. ఇందులో 25 మంది ఉన్నట్లు తెలుస్తున్నది. వీరిలో 12 మంది ప్రజలకి లభ్యమవుతున్నారు.

హోమియోపతి

తెలుగు, ఇంగ్లీషు, అరబ్బు, కన్నడములలో హోమియోపతి యందు సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ చక్కగా వివరముగా నువ్వబడును. ఇండియాలో ఉత్తమమైనది. ఫ్రీ సెక్షన్‌కు వ్రాయండి

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, స్ప్రింగర్స్‌వీధి, మద్రాసు—1.

క్లబ్ లేక పార్టీయందు....
బ్రిడ్జి లేక రెమ్మీ...

యెటువంటి పేకాటలోనైనా పేకముక్కలను కలుపుటకు ఉత్సాహంతో అడుటకు చిర కాలం మనగల పాపులర్ 009 ప్లేయింగ్ కార్డులు చాలామంచివి.



తయారుచేయువారు:
పాపులర్ ఫైన్ ఆర్ట్ లిథో వర్క్స్ (ప్రై) లిమిటెడ్
బొంబాయి-55

దక్షిణ ఇండియా సోల్‌సెలింగ్ ఏజెంట్సు
వి. సి. రామలింగం & సన్సు
2/422, బంకసాల వీధి, మద్రాస్-1.
ఫోన్: 33372 & 39324.

దురదని తరమండి! FDSADL 1274T8

అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్

ఎక్సిమా • తామర • గజ్జి
వీటిని సురక్షితంగా, శీఘ్రంగా, చక్కగా పోగొడుతుంది.
ఇది అమృతాంజన్ లిమిటెడ్ [illegible] తయారుచేసే అని గుర్తు ఉంచుకోండి.

శ్రేష్ఠతకు పేరుగాంచిన ఉపకరణములు

ELGI

తయారు చేయువారు:
ఎల్‌గీ ఎక్విప్‌మెంట్సు ప్రైవేట్ లిమిటెడ్
"ఇండియా హౌస్", తిరుచ్చి రోడ్, కోయంబత్తూరు-18.

బ్రాంచి ఆఫీసు:
మద్రాసు - 24/6, పాంథియన్ రోడ్, ఎగ్మూరు, మద్రాసు 8,
కలకత్తా - 30, చిత్తరంజన్ అవెన్యూ, కలకత్తా-12.
బెంగుళూరు - 1 హేస్ రోడ్, బెంగుళూరు-25.
సికిందరాబాద్ - 5-1-41-42, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్-3.

VSK.EE.283



డిస్ట్రిబ్యూటర్లు:
టర్నర్ మోర్ & కంపెనీ లిమిటెడ్, బొంబాయి. * సర్వీస్ ఎక్విప్‌మెంట్ కంపెనీ, 15, టాల్‌స్టాయ్ మార్గ్, న్యూఢిల్లీ—1. * ఈస్ట్ ఇండియా మోటార్స్ (ప్రైవేట్) లిమిటెడ్, ఎ. టి. రోడ్ గౌహతి, అస్సాం. * సుబ్బాయ & కంపెనీ లిమిటెడ్, మార్‌గావ, గోవా. * మధురై టూల్సు & మెషినరీ కంపెనీ, మధురై. * అసోసియేటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, త్రివేంద్రం, క్విలన్, కొట్టయం, ఎర్నాకులం & కాలికట్.

నీళ్లు-మీకు ఎదటకు కావలసియున్నా



విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ల వల్ల సిద్ధం

• విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ ఒక చోటినుండి మరియొక చోటికి సులభంగా కొని పోవబడగలదు—కనుక రైతులకు ఎదటకు కావలెనో అచట నీళ్ల సిద్ధం. • విల్లర్స్ ఇంజిన్ పంపు సెట్ కొనేటప్పుడు రైతులు ఆరంభపు స్వల్ప పెట్టుబడిని వెచ్చింతురు-అయినను అత్యధిక లాభము కోసం ఎక్కువ ఫలసాయమును పొందుదురు. • విల్లర్స్ ఇంజిన్‌లు, పండి మరలు, గానుగలు, ఐనరేటింగ్ సెట్లు మరియు తదితర యంత్ర ఉపకరణములకు విద్యుచ్ఛక్తి విమిత్తం కూడ ఉపయోగించ బడగలవు • దేశమంతటా గ్రీవ్స్ వారి అమ్మకాల అనంతర సర్వీస్ లభిస్తుంది • విల్లర్స్ ఇంజిన్ విడిభాగములు విరివిగా లభించుచున్నవి.

మోడల్స్ - 25 హెచ్.ఎస్. వి/తె. 12 హెచ్.ఎస్. వి/తె.
పెట్రోల్‌తో / కిరసనాయిల్‌తో పడుతుంది.
ఇప్పే వారు, సర్వీస్ చేయువారు,
గ్రీవ్స్ కాటన్ అండ్ కం. లి.,
మద్రాస్, కోయంబత్తూర్, బెంగుళూర్, హైదరాబాద్

GREAVES

అనుమతి పొందిన డీలర్లు:
మెసర్స్ ది అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, కాకినాడ. తూ. గో. జిల్లా. * మెసర్స్ శివా ఇంజనీరింగ్ కంపెనీ, స్టేషన్ రోడ్, గుంటూరు. * మెసర్స్ శ్రీ బద్రి హార్డ్‌వేర్ మార్ట్, గాంధి బజార్, అనంతపూరు. * మెసర్స్ కాకతీయ ఇంజనీరింగ్ కార్పొరేషన్, జి. పి. ఎస్. రోడ్, వరంగల్. * మెసర్స్ జనరల్ ఇంజనీరింగ్ కంపెనీ, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్. * మెసర్స్ విజయ హార్డ్ మార్ట్, మెయిన్ రోడ్, ఆదోని, కర్నూలు జిల్లా.

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. మార్గశిర బ. చవితి

1970 సం. డిసెంబర్ 16 బుధవారం బుధ : బ. చవితి : తె. 5.43, వ్యయం : రా. 12.43, వర్జ్యం : ఉ 7.19 మొదలు 9.03 వరకు.

1970 సం. డిసెంబరు 17 గురువారం గురు : బ. పంచమి : పూర్తి, ఆశ్లేష : రా. 3.21, వర్జ్యం : వ. .55 మొదలు 4.41 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి మొనరించిన
సరవర యాత్మీయమగు తన మనంబునకెగు దా
నొరులకు నవి సేయుకొనిన
పరాయణము పరమ ధర్మ పథములు కేశవా!
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. మార్గశిర బ. చవితి
బుధవారం

గ్రామాలలో వైద్య సౌకర్యాలు

—:o:—

ఇటీవల ఢిల్లీలో ప్రజారోగ్యము కుటుంబ నియంత్రణము మొదలైన విషయాలను గురించి ఒక సమావేశం జరిగింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రులు గూడా ఈ సమావేశానికి హాజరైనారు. కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు జరిగాయి ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలో వైద్య సౌకర్యాల అభివృద్ధిని గురించి ఎక్కువ శ్రద్ధ వహించడానికి సంబంధించి నిర్ణయాలు జరిగాయి.

ఇంతవరకు వైద్య సౌకర్యాల విషయంలో గ్రామాలను నిర్లక్ష్యం చేస్తూ రావడం జరిగిందని, అందువల్ల ఇప్పుడు ఆ లోపాన్ని సవరించాలని అన్నది ఈ జరిగిన చర్చల, నిర్ణయాల సారాంశం అయితే అది జరిగేందులోపాన్ని సరిచేసేందుకుగాను కేంద్ర ఆరోగ్యశాఖ వారు ఒక బృహత్పథకాన్ని సిద్ధం చేశారు. ఆ పథకాన్ని అమలుపరిచే ఢిల్లీ సమావేశంలో తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొనిఉన్నారు. దేశంలో మొత్తం తొంభైన్న డాక్టర్లలో నాల్గవ వంతు మాత్రమే పల్లెటూళ్లలో పని చేస్తూన్నారని ఆయన అన్నారు. మరి ఇప్పుడు ఈ అమలుజరపవ నిశ్చయించుకున్న పథకం సరిగ్గా అమలుజరగాలంటే ముందు ఈ సమస్యను పరిష్కారం చేసుకోవలసి ఉంటుంది. అసలు పెద్ద పెద్ద ఆస్పత్రులనే గ్రామ ప్రాంతాలలో నెలకొల్పితే ఎట్లా ఉంటుందో ఈ సందర్భంలో ఆలోచించవచ్చు.

భరణాల రద్దు: సుప్రీంకోర్టు తీర్పు

(ఆంధ్ర పత్రిక ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 15: ఆరవ పేజీ తిరువాయి

గురు న్యాయమూర్తులు ఏకీభవించారు.

రాజ్యాంగంలోని 362వ అధికరణం ఒడంబడికలకు సంబంధించినది కాబట్టి వ్యక్తిగతమైన హక్కులు, సౌకర్యాలు హోదాలకు సంబంధించిన వివాదాలలో కోర్టు జోక్యం చేసుకోరాదన్న విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి మరి ఏడుగురు న్యాయమూర్తులు అంగీకరించారు.

కాని మాజీ సంస్థానాధీశుల విషయంలో సువ్యవస్థితమైన ప్రత్యేక శాసనాలు వున్నందున వీరికి సంబంధించిన హక్కులు, సౌకర్యాలు హోదాలపై వచ్చిన వివాదాలలో కోర్టు జోక్యం చేసుకోవచ్చునని న్యాయమూర్తులు అభిప్రాయం వెలుబుచ్చారు.

ప్రధాన న్యాయమూర్తి తీర్పు 83 పుటలు వున్నది. రాజ్యాంగంలోని 16, 31 అధికరణాలలో గ్యారంటీ ఇవ్వబడిన ఆస్తిహక్కు, భరణాలు ఒకటేనా అన్న సమస్య ప్రధాన న్యాయమూర్తి తీర్పులో చర్చించబడింది.

రాజ భరణం అనేది రాజ్యాంగ రీత్యా విధిగా చెల్లించవలసి వున్నందున ఇది ఆస్తి క్రిందకే వస్తుందని ఈయన తన తీర్పులో పేర్కొన్నారు.

మాజీ సంస్థానాధీశులు భారత పౌరులే కాబట్టి వారి ఆస్తిహక్కును నివారించడానికి వీలులేదని, పౌరుల పై ఎటువంటి ఆత్యన్తరికారాన్నిగాని లేదా రాజకీయాధికారాన్నిగాని వినియోగించడానికి వీలులేదని ఈయన తన తీర్పులో తెలియజేశారు.

శ్రీ హిదయతుల్లా తమ తీర్పులో ఇంకా యిలా వెల్లడించారు:

బ్రిటిష్ చక్రవర్తి సార్వభౌమాధికారం రాష్ట్రపతికి దఖలుపడినట్లుగా ప్రభుత్వం భావించి మొదట పొరపాటు చేసింది.

ఈ సార్వభౌమాధికారంతోనే మాజీ సంస్థానాధీశుల గుర్తింపు ఒక బహుమతిగా ప్రభుత్వం భావించింది.

మాజీ సంస్థానాల విలీనం చరిత్రను పరిశీలించినా, రాజ్యాంగంలోని 291, 362, 366 (22) అధికరణాలను పరిశీలించినా రాష్ట్రపతి సార్వభౌమాధికారం వస్తావన లేదు. కాని మాజీ సంస్థానాధీశులకు తగిన వారసుని నిర్ణయించడంలోను తగినవారసులు చూపి వస్తానాధీశుని గుర్తింపును ఉపసంహరించడంలోను రాష్ట్రపతికి అధికారంవున్నది.

రాష్ట్రపతి చర్యలు కోర్టు పరిశీలనకు లోబడినవే

తన చర్యలు కోర్టు పరిశీలనకు పూర్తిగా లోబడినవి కాని రాష్ట్రపతి చెప్పడానికి వీలు లేదు.

మొఘల్ చక్రవర్తి తనకు వచ్చినసైన్యాధిపతులకు సుబేదారు పదవులు ఇచ్చినటువంటి సార్వభౌమాధికారంగాని, లేదా బ్రిటిష్ చక్రవర్తి సార్వభౌమాధికారంగాని రాష్ట్రపతికి లేవు.

రాజ్యాంగంలోని 363 అధికరణంలోని అంశాలను మితిమీరిన అధికారాలుగా భావించడం ద్వారా ప్రభుత్వం పొరపాటు అభిప్రాయం పడింది. (ఈ అధికరణం కోర్టు విచారణకు పరిమితి విధించింది.)

కెమెరా స్వాధీనం

కోర్టు హాలు వెనుకనుంచి పాటో తీయాలని ప్రయత్నిస్తున్న ఒక పాటో గ్రాఫరు ప్రధాన న్యాయమూర్తి దృష్టిలోపడ్డాడు. ఈ విషయాన్ని ఆయన న్యాయమూర్తి రేకు చెప్పారు. తర్వాత వెంటనే ఇద్దరూ కెమేరాను స్వాధీనం చేసికొనవలసిందని ఉత్తర్వు జారీ చేశారు.

కేటాయించి ఉన్నారు. ఆ మొత్తితోనే తక్కిన కార్యక్రమాలతో పాటు ఈ కార్యక్రమాన్ని గూడా నిర్వహించవచ్చు.

ఇంతవరకు బాగానే ఉంది కాని పూర్ణ గ్రామీణ ఆరోగ్య పథకాలు ఎందుకు సరిగ్గా పని చేయలేదో కూడా ఇక్కడి మామూలు వలసి ఉంది అలా పాఠము తీసుకోవేందుకు ఇప్పుడు పెట్టి ప్రయత్నం జరగనిచోటులో ఈ కార్యక్రమం ఏమవుతుందో చెప్పలేము. డాక్టర్లు ఎవ్వరూ పల్లెటూళ్లకు ఎక్కడం లేదు ఈ విషయాన్ని గురించి కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. కె. షా కూడా ఆ ఢిల్లీ సమావేశంలో తమ ప్రారంభోపన్యాసంలో పేర్కొనిఉన్నారు. దేశంలో మొత్తం తొంభైన్న డాక్టర్లలో నాల్గవ వంతు మాత్రమే పల్లెటూళ్లలో పని చేస్తూన్నారని ఆయన అన్నారు. మరి ఇప్పుడు ఈ పథకం సరిగ్గా అమలుజరగాలంటే ముందు ఈ సమస్యను పరిష్కారం చేసుకోవలసి ఉంటుంది. అసలు పెద్ద పెద్ద ఆస్పత్రులనే గ్రామ ప్రాంతాలలో నెలకొల్పితే ఎట్లా ఉంటుందో ఈ సందర్భంలో ఆలోచించవచ్చు.

ప్రభుత్వ సంస్థల నుంచి వనరుల లభింపు తగ్గే సూచన

రాజ్యసభలో మంత్రి శుక్లా ప్రకటన: ప్రభుత్వ సంస్థల నష్టాలు తగ్గినట్లు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 15:

1970-71 లో ప్రభుత్వ సంస్థలచే వనరుల ఉత్పత్తిలో కోత ఏర్పడవచ్చునని, రెవిన్యూ, ఖర్చు శాఖామంత్రి శ్రీ విద్యాచరణ శుక్లా నేడు రాజ్యసభలో చెప్పారు. నాలుగవ ప్రణాళిక పత్రంలో అశించిన ప్రకారం ప్రణాళికా వనరులకోసం ప్రభుత్వ సంస్థలు మకూర్చగల వనుకున్న 785 కోట్ల సాహాయాలలో కోతపడుతుందా లేదా అన్న విషయం చెప్పడం యిప్పట్లో సాధ్యంకాదని ఆయన అన్నారు.

ప్రణాళిక తొలి రెండు సంవత్సరాలయిన 1969-70, 1970-71 సంవత్సరాలలో ప్రభుత్వ సంస్థలమీద అరుగుదల నిధి రూపంలోను, అట్టేవుండి లభాల రూపంలోను లభించిన వనరులు వరుసగా 184 కోట్ల రూపాయలు, 201 కోట్ల రూపాయలమేరకు వుండాయని, ఆయన శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు. 1963-70లో మొత్తం దేశంలోని 81 ప్రభుత్వ సంస్థల్లోను 50 సంస్థలు మొత్తం 73 కోట్ల రూపాయల లాభం సంపాదించినవని, మిగతా 31 సంస్థలకు మొత్తం 77 కోట్ల రూపాయల నష్టం నాటిల్లిందని, ఆయన చెప్పారు. మొత్తంమీద నష్టం పాలుగు కోట్ల రూపాయలు వున్నదని, ఆయన అన్నారు. 1968-69లో ఈ నష్టం 27 కోట్ల రూపాయలువున్నది.

ప్రభుత్వ సంస్థల పనితీరు మెరుగుపర్చడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ప్రభుత్వసంస్థల బ్యూరో చర్యలు తీసుకొంటున్నదని, ఈ సంస్థల నిర్వహణలో లోపాలు తొలగించబడుతున్నవని శ్రీ శుక్లా తెలిపారు. రాబోవు సంవత్సరాలలో ఈ సంస్థల పరిస్థితి మెరుగు కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నాల్గవ ప్రణాళిక కాలంలో ప్రభుత్వ సంస్థలు ఉత్పత్తి చేయగల వనరులను ప్రణాళికా సంఘం, ఆర్థిక మంత్రిత్వ శాఖ తాత్కాలికంగా నిర్ణయించేసినవని శ్రీ శుక్లా వెల్లడించారు.

శ్రీ కె. చంద్రశేఖరన్ ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వ సంస్థల నిర్వహణలో నవనవ్యయోకరణ, నిర్వహణ మెరుగుదలకు ఆర్థిక సంబంధిత శాఖలోని ప్రభుత్వ సంస్థల బ్యూరో సాగిస్తున్న కృషికి సత్ఫలితంగా ప్రచారం లభించిందనీ, దాని కార్యకలాపాలపై ప్రభుత్వం ఒక నివేదిక తయారు చేసి, పార్లమెంటుకు సమర్పించగలదని, శ్రీ శుక్లా చెప్పారు.

ప్రశ్నలకు ఆలస్యంగా సమాధానాలు

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మందలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15: సభ్యులు వేసే ప్రశ్నలకు జవాబులు అందజేయడంలో జరుగుతున్న విపరీతమైన ఆలస్యానికి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో ప్రభుత్వాన్ని మందలించారు.

సకాలంలో ప్రశ్నలకు జవాబులు అందజేయకపోవడం ఆ విధంగా సభా నిబంధనలు ఉల్లంఘించడం కొన్నిసంవత్సరాలుగా జరుగుతున్నదని, చూడబోతే ఇది చివరికి ఒక సాంప్రదాయంగా మారేటట్లు కనిపిస్తున్నదని, సభాపతి వ్యాఖ్యానించారు. ప్రశ్నవేసిన రెండు సంవత్సరాల తరువాత జవాబునిస్తే ఆ ప్రశ్నవేసినందువల్ల కలిగే ఫలితం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం) ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఈ విషయాన్ని ప్రస్తావించినప్పుడు సభాపతి పై వ్యాఖ్యానం చేశారు.

వరద బాధిత ప్రాంతాలకు కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయం

ఏ రాష్ట్రం పట్లనూ వివక్షతను చూపలేదని రాజ్యసభలో ఆర్థికమంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15: వరదలవల్ల దెబ్బతిన్నప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు సహాయం చేయడంలో రాష్ట్రాల పట్లన్న కేంద్రం వివక్షత చూపుతున్నదన్నఆరోపణను ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ఖండిస్తూ, ఏ రాష్ట్రంపట్లను కేంద్రం వివక్షత చూపలేదన్నారు.

ఇటీవలి వరదలవల్ల వచ్చిన ప్రమాదంపై మదింపు చేసిన కేంద్రపు బృందాల సిఫార్సుల ప్రాతిపదికపై వివిధ రాష్ట్రాలకు సహాయం ఇవ్వడంపై ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి శ్రీ ఎం. కె. మొహంతా, మరో 16 మంది అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ జవాబిస్తూ పై విషయం చెప్పారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థనం పై కేంద్రం బృందాలు ఖంతవరకు ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, కేరళ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోపర్యటించి ఈ ఏడాదివరదలవల్ల అవసరమైన సహాయక, పునరావాస చర్యలను గురించి మదింపు చేశాయని శ్రీ చవాన్ చెప్పారు.

ఆంధ్రపై నివేదిక ఇంకా అందలేదు

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ రాష్ట్రాలకు సంబంధించి ఇంకా నివేదికలు అందవలసి ఉన్నాయన్నారు. తక్కిన రాష్ట్రాలకు ఈబృందాలు ఈ క్రింది విధంగా మోయాన్ని సిఫార్సు చేశాయి. అస్సాం రు. 6.14 కోట్లు, బీహార్ రు. 6.29 కోట్లు, యు. పి. రు. 14.35 కోట్లు, పశ్చిమ బెంగాల్ రు. 19.85 కోట్లు. ఈ బృందాల సిఫార్సులను కేంద్రం ఆమోదించి వాటిని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తుందని శ్రీ ఎన్.జి. రంగా అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

—:o:—

దివిసీమ: ముంపుగల కాల్వల మరమ్మతులు

బందరు, డిశంబరు 15: "దివి సీమలో ముంపుగల కాల్వల మరమ్మతులను వెంటనే చేపట్టాలి" అని కోరుతూ దివిసీమ వ్యవస్థ కాంగ్రెసు తీర్మానించింది. ఆంధ్రయువజన కాంగ్రెసు కార్యదర్శి కోమూరి సోమేశ్వరరావు అధ్యక్షత వహించారు.

దివిసీమ వ్యవస్థ కాంగ్రెసు కార్యదర్శి యుద్ధవపూడి కాళేశ్వరరావు ఆకామరణానికి సంతాపం వ్యక్తంచేస్తూ తీర్మానించారు.

దివి సీమలో డా: సీంపంబీరెడ్డి వర్యటనను తగు ఏర్పాట్లు చేసేందుకు తీర్మానించారు. (స్వ. వి.)

స్వాతంత్ర్య యోధులకు ఆర్థిక సహాయం

దేశంలోగాని, విదేశంలోగాని ఏళ్ళజైలుశిక్ష పొందినవారికి పరింపుపై ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:

స్వాతంత్ర్యయోధులకు ఆర్థికసహాయంచేసే పథకాన్ని స్వాతంత్ర్య పోరాటంలో దేశంలోగాని, విదేశంలో ఎక్కడియైనాగాని ఐదేళ్ళపాటు జైలుశిక్ష అనుభవించినవారికి వర్తింపజేయాలన్న సూచనను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోంది.

కాంగ్రెస్‌లో ఉంటూ సిద్ధాంతాల కృషి

(ఆరవ పేజీ తిరువాయి)

కృషిచేసి ఉన్నట్టివారు ఈ ఒక అంశం కార్యక్రమానికి కట్టుపడి ఉండజాలరనీ ఆయన అన్నారు.

ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టగానికి సారాష్ట్రకు చెందిన కొందరు నాయకులు రాజీనామా చేశారన్న ఆరోపణలను ఆయన ఖండించారు. గుజరాత్ పేరు, సారాష్ట్ర పేరు అన్న ప్రశ్న లేనేలేదనీ, అని రెండూ ఒండొంటిపై ఆధారపడిన ప్రాంతాలనీ ఆయన అన్నారు.

శ్రీ మనూభాయ్ షా సురేంద్రనగర్, రాజకోట్‌లను సందర్శించారు. అనేకమంది సహచరులతో కలసి ఆయన పార్టీనుండి వైదొలగవచ్చని అనుకుంటున్నారు. ఇందుతో గుజరాత్ కాంగ్రెస్‌లోని తిరుగుబాటు వర్గానికి మరింత ప్రోత్సాహం లభించగలదని అనుకుంటున్నారు.

వెంటనే కొత్త కాంగ్రెస్‌లో చేరగలరా అన్న ప్రశ్నకు సమాధానమివ్వడానికి శ్రీ షా నిరాకరించారు. అహమ్మదాబాద్ వెళ్లిన తరువాత తాము ప్రకటన చేయగలమని ఆయన అన్నారు.

మరో కాంగ్రెస్ నాయకుడైన శ్రీ జేత్‌లాల్ జోషి సౌరాష్ట్ర ప్రాంతానికి సంబంధించి రాజకోట్‌లో అదే రకమైన ప్రకటన చేయగలరని తెలుస్తున్నది. అసంతృప్తి వర్గానికి చెందినవారు పార్టీనుండి వైదొలగే ప్రతిపాదనపై పలుకుబడి గల కార్యకర్తలనుండి వీలైనన్ని సంతకాలు సేకరిస్తున్నారు.

ఇదిలాఉండగా సూరత్ సమీపాన గల నవసారీలోని ఉమ్రాచ్ తాలూకాకు చెందిన అనేకమంది గ్రామ పంచాయతీ సభ్యులు కొత్త కాంగ్రెస్‌లో చేరటానికి నిశ్చయించుకున్నారు.

ఇదిలా ఉండగా భావ్‌నగర్ జిల్లా కాంగ్రెసుకు చెందిన 230 మంది కార్యకర్తలు సభ్యుల్లో దాదాపు 50 మంది మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

రాజీనామా చేసిన వారిలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బల్వంత్‌రాయ్ తివేది, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ దొలారాం వాసవాదా, యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మనూభాయ్ వ్యాస్, వగర కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ కె.ఆర్. దోషి, మహువా పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ ఇబ్రహీం కలాలీలు ఉన్నారని పార్టీవర్గాలు రాజీనామా చేసిన శ్రీ ప్రతాప్‌జా, (కాంగ్రెస్ శాసన సభాపక్షం కార్యదర్శి) వెల్లడించారు.

లోక్‌సభలో నున్న శ్రీ కె. ఎస్. తివారి, హెచ్. ఎస్. గుర్జీ, సమర్‌గుహ, శ్రీమతి చేతాక్పవలనీ ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ జవాబిస్తూ ఈ విషయం వెల్లడించారు.

ఈ విషయాన్ని రాష్ట్రాలకు విడిచిపెట్టడానికి బదులు, స్వాతంత్ర్య యోధులకు దరికి ఈ పథకం వర్తింపజేయాలా కేంద్రమే తగు తీర్మానం తీసుకోవాలని సభ్యులు కోరారు.

రాజకీయ బాధితులకు ప్రస్తుతం ఇస్తున్న పింఛనును పెంచాలని సభ్యులు చేసిన సూచనను తాము రాష్ట్ర ప్రభుత్వాలకు అలియజేయ గలమని శ్రీ పంత్ హామీ ఇచ్చారు.

అండమాన్ దీవులలో కొంతకాలంపాటు శిక్షతోపాటు ఐదేళ్లకాలక్కూడా కాకుండా జైలు శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య యోధులలో అర్హతగలవారికి జీవితకాలం పింఛనును అ యోధులు మరణించినపక్షంలో వారికుటుంబాలకు పింఛనుగా ఏర్పాటుచేసే పథకాన్ని ప్రభుత్వం 1969 అక్టోబర్ 2 నుంచి అమలు చేస్తున్నదని శ్రీ పంత్ పేర్కొన్నారు.

స్వాతంత్ర్యయోధులు చేసిన సూచనపై, యీ పథకాన్ని ఇతరులకుకూడా వర్తింపజేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

'3వ సారి కాల్వుల విరమణకు అమోదించబోము'

అన్వర్ సాదత్ స్పష్టీకరణ

కైరో, డిసెంబరు 15: ఆక్రమిత అరబ్ భూభాగాల నుంచి ఇజ్రేల్ ఉపసంహరణకు నిర్దిష్టమైన గడువు ప్రకటిస్తే తప్ప కాల్పుల విరమణ గడువును మూడవసారి పొడిగించడానికి తాను సుతరాము అంగీకరించలేనని ఈజిప్టు ఉపరాష్ట్రపతి అన్వర్ సాదత్ స్పష్టం చేశారు.

ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్‌సాదత్ మొన్న ట్రిపోలీలో ఫ్లస్లిమిక్ రాజ్యాల నాయకుల సమావేశంలో మాట్లాడుతూ, తమ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకొనడానికి ఆత్మగౌరవాన్ని కాపాడుకొనడానికి శత్రువుతో తీవ్రంగా పోరు సల్పడం తప్ప అన్యమార్గం లేదని చెప్పారు.

తమకుగల శాంతి వాంఛను ప్రపంచానికి వెల్లడించడానికి అమెరికా శాంతి పథకాన్ని అంగీకరించామని, అంతేగాని తమ చర్య శత్రువుకు లొంగుబాటుకాదని సాదత్ పేర్కొన్నారు.

ప్రస్తుతం అమలులోవున్న కాల్పుల విరమణ గడువు సెప్టెంబరు అయిదవ తేదీతో ముగుస్తుంది.

అనంతపురంలో రు 5 వేలకే గృహ నిర్మాణ పథకం

మొదటి ఇంటికి ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, డిశంబరు 15: నవ భారత అభివృద్ధి ట్రస్టువారు రూ. 5 వేల ఖర్చుతో నిర్మించిన నూతన నమూనా ఇల్లుకు మొన్న ఇక్కడ శ్రీ జి. డి. నాయుడు (కోయంబత్తూరు) ప్రారంభోత్సవంజరిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు పప్పూరు రామాచార్యులు అధ్యక్షత వహించారు. ట్రస్టు తరుపున శ్రీ విన్సెంట్ ఫెరర్ శ్రీ జి. డి. నాయుడుకు స్వాగతం చెప్పారు. రు. 5 వేల ఇంటి నిర్మాణం పథకమును ఆయన వివరించారు.

శ్రీ జి. డి. నాయుడు సలహా ప్రకారము ఈ గృహము నిర్మించబడినది.

ట్రస్టు సభ్యుడు శ్రీ వెంకటరమణ శ్రీ జి. నాగిరెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి గృహ నిర్మాణ పథకము వలన ప్రయోజనం పొందవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నంజుండయ్య మాట్లాడుతూ ఇలాంటి పథకమును అనంతపురం పట్టణములోని మధ్య తరగతి, పేద తరగతి ప్రజలకు చాలా ప్రయోజనకరమైనట్టిది అన్నారు.

శ్రీ రామాచార్యులు మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం విషయంలోను, బావులు త్రవ్వించడంలోను, పిల్లలకు బలవర్ధక పథకం విషయములోను శ్రీ ఫెరర్ మంచి పనిచేస్తున్నారని, గనుక ఆయన పథకాలను, విజయవంతం చేయడంలో ప్రజలు ఆయనతో హృదయ పూర్వకంగా సహకరించాలని అన్నారు.

శ్రీ జి. డి. నాయుడు మాట్లాడుతూ తమ నమూనా ఇళ్లు, ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకంటే పటిష్టంగాను, మేలైనవిగాను ఉంటాయన్నారు.

శ్రీ వెంకట్రామయ్య వందన సమర్పణ చేశారు.

ఆంధ్ర యూనివర్సిటీ:

బి. ఇడి. ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 15: గత అక్టోబరు నెలలో జరిగిన పై పరీక్షలో కృతార్థులైన అభ్యర్థుల నెంబర్లు

పార్టు I

ఫస్ట్‌క్లాస్: లేరు.

సెకండ్ క్లాస్: 8 23 32 36 42 57 59 60 64 71 86 121

థర్డ్ క్లాస్: 1 6 7 9 10 11 12 13 15 18 20 21 22 24 25 26 27 28 29 30 31 33 34 35 37 38 39 41 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 58 61 62 63 66 67 68 69 70 72 73 74 75 76 77 78 79 80 81 82 83 85 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 100 01 02 03 04 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 22 23 24 25 26 27 28 29 30 31 32 33 35 36 37 41 42 44 45 47 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64

5వ నెంబరు ఫలితం మాత్రం తరువాత ప్రకటింపబడును.

పార్టు II

ఫస్ట్‌క్లాస్: లేరు

సెకండ్ క్లాస్: 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 100 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 69

థర్డ్ క్లాస్: లేరు

హిందూమహాసముద్రంలో విదేశి నౌకల ఉనికి పరామర్శ

లసాకా సభ నిర్ణయం అగ్రరాజ్యాలకు తెలపగలమని జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 15: హిందూ మహాసముద్రంలో విదేశీ యుద్ధ నౌకలు హెచ్చు సంఖ్యలో ఉండటం వల్ల ఉద్రిక్త స్థితి ఉత్పన్నం కాకుండా నివారించడానికి ఆ ప్రాంతాన్ని శాంతి మండలంగా ఉంచాలని లుసాకా మహాసభ చేసిన తీర్మానాన్ని అగ్ర రాజ్యాలకు తెలియపరచగలమని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

ఒక సభ్యుని ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, హిందూ మహాసముద్రంలో విదేశీ యుద్ధ నౌకల ఉనికి అవసరమని, భారత ప్రభుత్వం భావిస్తున్నదని, కాని అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రకారం యుద్ధ నౌకలతో సహా అన్ని రకాల నౌకలు ఒక దేశ ప్రాదేశిక జలాలకు వెలుపల స్వేచ్ఛగా సంచరించవచ్చునని చెప్పారు.

హిందూమహాసముద్రంలో రష్యాకు చెందిన 20 యుద్ధ నౌకలు కలవని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మహాసముద్రాలపై ఎవరి ఆధిపత్యం ప్రత్యేకించి లేనందున రష్యన్ నౌకలఉనికిని సోవియెట్ ప్రభుత్వానికి నిరసన తెలుపడం భావ్యకాదని ఆయన అన్నారు.

లుసాకాలో జరిగిన నిబంధ రాజ్యాల సభ నిర్ణయం తర్వాత హిందూమహాసముద్రాన్ని అగ్రరాజ్యాలు ఉద్రిక్తతకు గురి చేయబోవని భారత్ ఆశిస్తున్నదని శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు.

లుసాకా సభ తీర్మానం గురించి దానికి సంబంధించిన అంతర్జాతీయ సంస్థ అగ్ర రాజ్యాలకు తెలియజేస్తుందని శ్రీ ఎన్.జి. రంగా అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

—:o:—

అధికారం కోసరం రౌడీల ఆశయం

డి.ఎం.కె.పై కామరాజ్ విమర్శ

మద్రాసు, డిసెంబరు 15: అధికారాన్ని అంటి పెట్టుకుని వుండటానికై డి. ఎం. కె. ప్రభుత్వం రవుడీలపై ఆధారపడుతున్నదని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ మొన్న యిచ్చట విమర్శించారు.

తమిళనాడుసంస్థా కాంగ్రెసు ప్రధానకార్యాలయంలో అధికసంఖ్యలో విద్యార్థులు హాజరైన సమావేశంలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ గత వారం విద్యార్థుల పైనేనా, కాంగ్రెసువారి పైనేనా దుండగులు జరిపిన దాడులవలన యీ విషయం స్పష్టమైనదని అన్నారు. ఢిల్లీనుండి ఆయన నిన్న సొయంత్రం తిరిగి వచ్చారు.

అణచివేత చర్యల వలన పరిపాలన సాగించవచ్చునని డి. ఎం. కె. భావిస్తుంటే అది పొరపాటే కాగలదని శ్రీ కామరాజ్ హెచ్చరించారు. అణచివేత చర్యలు దౌర్జన్యాలు పెరిగిపోవటానికే దారి తీస్తాయని ఆయన స్పష్టం చేశారు.

10, 15 సంవత్సరాలలో తమిళం బోధనా భాషగా వుండాన్ని వ్యతిరేకించే వారు శిక్షార్హులు కాగలరనీ, తమిళంలో విద్యను అభ్యసించిన వారికే వ్యాపారస్థులు ఉద్యోగాలు యివ్వాలన్న చట్టం చెయబడుతుందనీ యిటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను శ్రీ కామరాజ్ విమర్శిస్తూ యీ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకమనే విషయాన్ని ఆయన గుర్తించినట్లు లేదని అన్నారు.

పైగా యింకా 10, 15 సంవత్సరాల పాటు రాష్ట్రంలో డి. ఎం. కె. పార్టీయే అధికారంలో వుంటుందని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లుగా కనబడుతున్నదని కూడా శ్రీ కామరాజ్ అన్నారు.

—:o:—

"అనేక భాషలు నేర్చుకోండి"

విదార్థులకు పంజాబ్ గవర్నర్ హితవు

మైసూరు, డిశంబరు 15: విద్యార్థులు అనేక భాషలు నేర్చుకోవాలి. ఆధునికమైన అభివృద్ధితోపాటుగా ఉండాలనుకున్నట్లయితే పత్వవిద్యాలయాలలో అనేక భాషల అధ్యయనం అత్యంత ఆవశ్యకమైనది అని పంజాబ్ గవర్నరు డా. డి.సి. పావతే ఉద్బోధించారు.

మైసూరు విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం చేస్తూ పంజాబ్ గవర్నరు భారతదేశం ప్రజాస్వామిక పద్ధతి ప్రభుత్వం కలిగి ఉన్నప్పటికీ యీ ప్రజాస్వామ్య వ్యవస్థని ఇంకా గట్టి పునాదులపై నిలబెట్టవలసిన ఆవశ్యకత ఉన్నదని ఉద్ఘాటించారు.

ఆయన యిలా అన్నారు: దేశంలో ఇంకా ఆర్థిక స్థితిగతులను పెంపొందించవలసి ఉన్నది. ఎందుకనగా రాజకీయ సామ్యవాదం అనే ఆశయం ప్రజల సాంఘిక ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఈ కారణం చేతనే యూనివర్సిటీ విద్యార్థులు తమ ధైర్య సాహసాలతో ఉత్తమాదర్శంతో దేశంలో సాంఘిక సమైక్యత సాంఘికసంక్షేమం మున్నగు వాటిని సాధించే కృషికి దోహదించగలుగుతారు. విద్యార్థులకు అధ్యాపకులకు మధ్యనున్న సంబంధముండాలి ప్రభుత్వ సర్వీసులకు జరిగే పోటీ పరీక్షలలో మైసూరు మరికొన్ని రాష్ట్రాలు ఎక్కువమందిని ఉత్తీర్ణులను చేయలేకపోవడానికి కారణాలలో ముఖ్యమైనది ఆంగ్ల భాషలో వ్రాయను చదవను విద్యార్థులు ఉత్తమ స్థాయిలో అభ్యసించకపోవటమేనని శ్రీ పావతే అన్నారు.

—:o:—

పీ చర్ల జీతాల చెల్లింపులో జాగు

కృష్ణాజిలా విద్యాశాఖాధికారి నివేదిక

ఆలస్యమవటమే కారణమనిమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15 : ఉపాధ్యాయుల ఉద్యోగాలు కొనసాగింపుపై కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారివద్ద నుండి అవసరమైన ప్రతిపాదనలు విద్యాశాఖ డైరెక్టరీకు ఆలస్యంగా అందచేటంచేత 1969—70లో ఉపాధ్యాయుల జీతాలు చెల్లించటంలో ఆలస్యం జరిగిందని శాసన మండలిలో ఒక ప్రశ్నకు సమాధానంగా విద్యాశాఖ మంత్రి తరపున సమాచార శాఖమంత్రి శ్రీ పాలదేవరాపు తెలియ జేశారు.

శ్రీ జోసెఫ్ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ 1967 మే ఒకటి తరువాత కృష్ణా జిల్లాలో ఎయిడెడ్ సెకండరీ పాఠశాలలో నియమించబడిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లించటం ఆలస్యం జరిగినట్లు తెలిపారు. అయితే యిప్పుడు జీతాలు అందటం లేదన్న ఫిర్యాదులు అందలేదని మంత్రి అన్నారు.

శ్రీ కూర్మాచార్యులు వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ గ్రేడ్, 1, గ్రేడ్ 2, ఆసిస్టెంటు లెక్చరర్ల ఉద్యోగాలు లేవు అని తెలిపారు. అయితే అసిస్టెంటు లెక్చరర్లు, భాషల అసిస్టెంటు లెక్చరర్లు ఉద్యోగాలు ఉన్నాయని మంత్రి వివరించారు.

ఒక లెక్చరర్‌ను సీనియర్ లెక్చరర్‌గా ప్రకటించాలంటే అయన ఒకే విద్యా సంస్థలో అయిదు సంవత్సరాలు పని చేయాలనే నిబంధన ప్రభుత్వ కళాశాలల విషయంలో లేదని శ్రీ రామారావు వేసిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియ జేశారు. అయితే ఎయిడెడ్ కళాశాలల విషయంలో 1968 ఏప్రిల్ 1 నుండి ప్రమోషన్‌లకు ఆమోదింపబడిన 5 సంవత్సరాల వర్తీను ఉండాలనే నిబంధన అమలులో ఉన్నదని అయన తెలిపారు.

శ్రీ వై. సి. రంగారెడ్డి వేసిన ఒక ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ప్రభుత్వ కళాశాలల్లో ఇంగ్లీషు, జంతుశాస్త్రం లెక్కలు, ఫిజియాలజీ, రాజకీయశాస్త్రం, తెలుగులను బోధించే లెక్చరర్ల విషయంలో తప్ప మిగిలిన వారిలో మూడు సంవత్సరాల వర్తీను పూర్తి అయిన వారందరినీ దాదాపుగా రెగ్యులర్ చేసినట్లు తెలియ జేశారు.

మిగిలిన వారి విషయంలో పబ్లిక్‌సర్వీసు కమిషన్ కొన్ని వివరణలు డైరెక్టరు అందిన కోరిందనీ వీటిని త్వరితంగా సంపాదించి డైరెక్టరుకు ఆదేశాలు యివ్వనున్నామని మంత్రి తెలియ జేశారు.

బందరు రేవులో వసులు

శ్రీ బాపయ్య వేసిన ప్రశ్నకు పట్టణాభివృద్ధి మంత్రి శ్రీ అప్పలనాయుడు సమాధానం చెబుతూ బందరు రేవులో పోర్ట్. పీ. వర్కర్, లాండ్ పంపు వంటి పనులు పూర్తి చేయటానికి 77.65 లక్షల రూపాయలు కేటాయించాలని భావిస్తున్నట్లు తెలియ జేశారు. ఈ పథకానికి యింకా తుది స్వరూపం యివ్వలేదని మంత్రి అన్నారు.

విద్యుత్ సంస్థలో మందుల ఖర్చుల దరఖాస్తులు

1969లో విద్యుత్ సంస్థలోని సిబ్బంది కోసం 3883 మంది అధికారులు, సిబ్బంది సభ్యులు మందుల బిల్లులు చెల్లింపునకై దరఖాస్తులు పెట్టుకున్నారనీ, వీటి మొత్తం రు 2,752288.77 పైనలని శ్రీ రామారావు వేసిన ప్రశ్నకు సమాధానంగా విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెలియ జేశారు.

ఉద్యోగుల దరఖాస్తుల మేరకు యీ బిల్లులను విద్యుత్ సంస్థ మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.

నిరుద్యోగ సహాయ్యు. సుడియోల విద్యుత్ బకాయిలు

శ్రీ బాపయ్య వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ రేడియో పార్కు నుండి స్టుడియోల నుండి విద్యుత్ బకాయిలు రావలసి ఉన్నవని తెలిపారు. కొందరికి నోటీసులు యిచ్చినట్లు, మరి కొందరిపై దావా వేయటానికి సర్వలు కొనుగోలుచున్నట్లు ఆయన అన్నారు.

శ్రీమతి వాణి రామారావు వేసిన ప్రశ్నకు దేవాదాయ మంత్రి తరపున వేసిన శాఖా మంత్రి శ్రీ భగవంతరావు సమాధానం చెబుతూ భద్రాచలం నుండి రాష్ట్రంలోని వివిధ భద్రాచలం మాత్రా కేంద్రాలకు దేవస్థానం వారు ఎక్స్ప్రెస్ బస్సులు నడపాలని ప్రతిపాదన లేదని తెలియ జేశారు.

భద్రాచలం నుండి తిరువలిగ ఎక్స్ప్రెస్ బస్ నడపటానికి ప్రతిపాదన రాగా ప్రభుత్వం పరిశీలించినట్లు మంత్రి తెలిపారు.

—:o:—

బస్సులు ఢీకొని నలుగురి మృతి

గోరఖ్‌పూర్, డిసెంబర 15 : ఇక్కడకు 59 మైళ్ల దూరంలో పావ్‌పూర్ వద్ద రెండు ప్రభుత్వ బస్సులు ఢీకొనడంతో ఒక బస్సు డ్రయివరుతో సహా నల్గురు మరణించారు. అనేక మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నది.

కైకలూరు సంచాయితీ సమితిలోని గోపవరం గ్రామంలో బ్రహ్మానందరెడ్డి గారు హరిజన కాలనీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. టి. రాజు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం. కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, సమితి అధ్యక్షులు శ్రీ వంబూరి వెంకట నరసింహరాజు, మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ వెంకట అప్పారావుగారలను చూడవచ్చు.

పూరిపమ్మె: విమాన సంఘాల సిబ్బంది సంఘాల బెదరింపు

బొంబాయి, డిసెంబర్ 15 : ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారి విమానాలను నడిపేందుకు వినియోగించబడిన విమానదళ పైలట్లు ఉపసంహరించకపోయినట్లయితే డిసెంబర్ 15వ తేదీ అర్ధరాత్రిముంచి పూర్తి సమ్మెను ప్రారంభించాలని ఎయిర్‌లైన్స్ ఉద్యోగులకు సంబంధించిన పలు సంఘాలు నిన్న నిర్ణయించాయి.

ఈ పలు సంఘాల సంయుక్త సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాలను నడపడానికి విమానదళ సిబ్బందిని నియమించడంద్వారా మౌత్రంకార్మికోద్యమానికి ప్రభుత్వం కొత్త తరహా ముప్పును తెచ్చి పెట్టనదని వీరు ఆరోపించారు.

విమానదళ సిబ్బందిని వెంటనే ఉపసంహరించకపోయినట్లయితే ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియా సంస్థలకు చెందిన అన్నిరకాల విమానయానాలు నేటి అర్ధరాత్రిముంచి బంద్ కాగలవని ఈ సమావేశం హెచ్చరించింది.

పైలట్ల రిట్

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌సంస్థ పైలట్లు కొందరు వేసిన రిట్‌ను నిన్న బొంబాయి హైకోర్టులో విచారణకు స్వీకరించారు.

ఆల్రెడీ విమానాలలోని లోపాలను వివరించి వెంతవరకు ఆ విమానాలను నడపడానికి తిరస్కరించిన పైలట్లపై అత్యవసర సర్వీసుల నిర్వహణచట్టం క్రింద ఎలాంటిచర్య తీసుకోకుండా ప్రతివాదులను ఆదేశిస్తూ రిట్ జారీచేయాలని వాదులు కోరారు.

భరణాల రద్దు బిల్లు తిరిగి ప్రతిపాదన

రాజ్యసభలో కులకర్ణి, భూపేష్ ప్రశ్నల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : ప్రతిపాదన దశలో అవసరమైన సంఖ్యాబలం లేని కారణంగా రాజ్యసభ గత సమావేశంలో విగిపోయిన రాజ భరణాల రద్దు బిల్లును తిరిగి ప్రతిపాదించవలసిందిగా నిన్న రాజ్యసభలో కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయనను మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా బలపరిచారు.

ఈలోగా సభ నిబంధనల సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి యీడి ఒ రెండు వంతులు మెజారిటీ ఒక్కపరిశీలన దశలోనే అవసరమని స్పష్టంగా నిర్ణయించాలని వీరు ఇరువురు కోరారు.

సభలో వున్న పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వోరా మాట్లాడుతూ ఈ మొత్తం సమస్యపై ఇప్పుడు ప్రభుత్వం గట్టిగా పరిశీలన జరుపుతున్నదని అన్నారు.

రాష్ట్రపతి ఆదేశం పై సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తరువాత ప్రభుత్వం తదుపరి చర్యలను గురించి ఆలోచిస్తుందని సహాయ మంత్రి తెలిపారు.

ప్రేక్షకుల గ్యాలరీలకై జరిగే ఉపన్యాసాల్ని శ్రీ లోక్‌నాథ్ మిశ్రా పదే పదే అడ్డుకున్నప్పటికీ శ్రీ భూపేష్‌గుప్త ప్రసంగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులను సుప్రీం కోర్టు కొట్టివేస్తే పార్లమెంటు నిస్సహాయంగా చూస్తుందని అన్నారు. ఈ బిల్లును తిరిగి ప్రతిపాదించి ఆమోదింపచేయాలన్నారు.

న్యాయస్థానాలను తక్కువచేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు శ్రీ ఎస్. డి. మిశ్రా అన్నారు.

నక్సలైట్ల దళాల నిర్మూలన చర్యలు

హార్డ్ కోర్ లెనినిస్టు పార్టీ కరపత్రంలో ప్రకటన: గెరిలా యుద్ధానికి సన్నాహాలు

విశాఖపట్నం, డిసెంబరు 15 : రైతుల సాయుధ విప్లవం నడుపుటానికై, నక్సలైట్ల దళాలన్నీ ఇప్పుడు సమీకృతమయ్యే కార్యక్రమం జరుగుతున్నదనీ, ఇది పూర్తయ్యేవరకు ఆజ్ఞాతంలో వున్న నక్సలైట్లు జాగ్రత్తగా వుండాలనీ ఉద్బోధిస్తూ హార్డ్‌కోర్ లెనినిస్టు పార్టీ 15 పుటల ముద్రిత కరపత్రాన్ని జారీ చేసింది.

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు నాయకత్వం వహించటానికి ఒక కొత్త నాయకుడిని నియమించబడినట్లు గూడ ఆకరపత్రంలో పేర్కొన్నారు.

అన్ని దళాలు క్షేమంగా వున్నాయనీ, వీటిలో ఏవీ గూడ పట్టబడలేదనీ ఆకరపత్రంలో పేర్కొన్నారు. నక్సలైట్ల నాయకులు వ్యూహరచనలో తప్పులు చేశారనీ కాగా ఈ తప్పుల వలన కొత్త పాఠాలు నేర్చుకొన్నట్లు ఆకరపత్రంలో అంగీకరించారు.

శ్రీకాకుళం జిల్లాలోని సోంపేట, పాలకొండ, తదితర గిరిజన ప్రాంతాలలో ఈ దళంలు ప్రజలను సమీకరిస్తున్నట్లు, ఇకపై భవిష్యత్‌లో నక్సలైట్లు గెరిల్లా యుద్ధం జరుపుతారనీ గెరిల్లాదళాలు తయారు అవుతున్నాయనీ ఆ కరపత్రంలో పేర్కొన్నారు.

ఒక వ్యూహంగా ఇప్పుడు నక్సలైట్లు ప్రశాంతంగా వున్నారని ఆ ప్రతంలో వెల్లడించారు.

—:o:—

ఆసియా ఆటల పోటీలు : ట్రిపుల్ జంప్‌లో భారత్‌కు స్వర్ణ పతకం

బాంగ్‌కాక్, డిసెంబరు 15 : ఆసియా ఆటల పోటీలలో ట్రిపుల్ జంప్ పోటీలో భారత్‌కు చెందిన మొహిందర్‌సింగ్ గిల్ 16.11 మీటర్ల దూరం దూకి స్వర్ణ పతకాన్ని గెలుచుకొన్నాడు.

గిల్ కొత్త రికార్డును కూడా నెలకొల్పాడు.

ఈ పోటీలోనే భారత్‌కు చెందిన లాల్ సింగ్ రజత పతకాన్ని, త్తెవాన్‌కు చెందిన ట్సాయిూడెంగ్ లాంగ్ కాంస్య పతకాన్ని సంపాదించారు.

రాష్ట్రంలో తీవ్రమైన నిరుద్యోగ పరిస్థితి

శాసనసభ అనుపూరి చర్చలో పలువురు ప్రతిపక్ష సభ్యుల వివర్శలు

(ఆంధ్రపత్రిక, ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15 : రాష్ట్రంలో నానాటికీ అధికమవుతున్న నిరుద్యోగ పరిస్థితి, పెరిగిపోతున్న ధరలపై శాసన సభలో అనుపూర్తిగా చర్చ జరిగింది.

రాష్ట్రంలో అందరినీ కలవరపెడుతున్న ఈ సమస్యలపై రెండుగంటల చర్చను సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ బద్రీవిశాల్ పిట్టి ప్రారంభిస్తూ, ఈ సమస్యను పరిష్కరించకపోతే మంత్రులతో సహా అందరూ అంతంకాగల ప్రమాదం వున్నదనిహెచ్చరించారు.

అంతకు ముందు కార్మిక మంత్రి శ్రీ వంగా వీరెడ్డి సభకు ఒక వివరణ పత్రం సమర్పిస్తూ 1970 అక్టోబరు ఆఖరువరకటికి రాష్ట్రంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో 2.77 లక్షల మంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలియజేశారు.

వీరిలో ఆంధ్రప్రాంతంవారు 1,52,636 మంది కాగా తెలంగాణా ప్రాంతంవారు 1,24,62[illegible] మంది వున్నారని, మంత్రి చెప్పారు.

197 జూన్ ఆఖరువరకు వీరిలో దాదాపు 14వేలమంది విద్యావంతులకు, 743మంది సాంకేతిక ప్రవీణులకు, 5,632 మంది సామాన్యులకు ప్రభుత్వం ఉపాధికల్పన చేసిందని ఆయన వివరించారు.

నిరుద్యోగ సమస్య చాలా తీవ్రమైనదని, దీనిని పరిష్కరించాలంటే రాష్ట్రంలో అనేక కొత్త పరిశ్రమలు నెలకొల్పబడాలని, శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పెరుగుతున్న ధరలను గురించి వివరణ పత్రంలో ప్రస్తావిస్తూ, గత సంవత్సరంతో పోల్చుచూస్తే, బియ్యం ధరలు కొంత తగ్గాయనీ అయితే మంచిమాటే, నప్పుడిమునులు, మిరపకాయల ధరలు వీరితంగా పెరిగిపోయాయని, మంత్రి పేర్కొన్నారు.

శ్రీ పిట్టి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో సుమారు 1.5 కోట్లమందినిరుద్యోగులుపూర్తి ఉపాధిలేనివారుఉన్నారని చెప్పారు. ఎన్నో నెలకు బడినిదేశాలలో తలసరి ఆదాయం పెరగగా, మన దేశంలో ఎన్నో ప్రణాళికలు అమలు చేసినా తలసరి ఆదాయం అంతగా పెరగక పోవడం శోచనీయమని ఆయన అన్నారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు (కొ. కాం) మాట్లాడుతూ, నిరుద్యోగ సమస్య చాలా జటిలమైనదని అన్నారు. అనేకవేలమంది పట్టభద్రులు ప్రతిసంవత్సరం కళాశాలలుండి వస్తున్నారని, వీరిలో చాలామందికి ఉద్యోగాలు దొరకడంలేదని ఆయన పేర్కొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కరించబడాలంటే, ప్రతిజిల్లానుండి మెట్రిక్ పరీక్షలోఉత్తీర్ణులైన వారిలోనే 5 వందలమందినైనా ఆ పెంటెస్ శిక్షణకు ఎంచుకునేవారు స్వయంగా ఉపాధి కల్పించుకునేందుకు సహాయపడాలని ఆయన అన్నారు.

శ్రీ బి. రత్న సభాపతి (స్వ) మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వం ఒక నిమగ్నత మదింపు చేయలేక పోయింది, నిరుద్యోగుల గురించి ప్రభుత్వం యిచ్చే వివరాలలో కేవలం విద్యావంతులైన నిరుద్యోగులను గూర్చి మాత్రమే పేర్కొనడం జరుగుతున్నదని చెప్పారు.

శ్రీ ప్రగడ కోటయ్య (ప్రతిపక్ష కాంగ్రెస్) మాట్లాడుతూ, గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులున్నారని, ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, చేనేత పరిశ్రమికులలో నిరుద్యోగుల సంఖ్య హెచ్చుగా వున్నదని అన్నారు. విద్యావంతులైన నిరుద్యోగులను గూర్చి ప్రస్తావిస్తూ, వీరిలో కూడా కేవలం ధనం, సలుకుబడి, సంపంలో హోదాగల వారికే ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన చెప్పారు. అందువల్ల అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించి అయినా వారికి విద్యావంతులలో వీడవారికి ఉద్యోగ నియామకాలు జరుగుతూ అధిక ప్రాధాన్యం అవ్వాలని, ఆయన కోరారు.

శ్రీ మూలె వెంకటసూర్యనారాయణ (కొ. కాం) మాట్లాడుతూ, విద్యావంతులలో బీదవారి ఉద్యోగాల విషయమై శ్రీ ప్రగడ కోటయ్య చేసిన సూచనతో అంగీకారం వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తే గ్రామాలలో ఈ సమస్య కొంతవరకు పరిష్కరించబడుతుందీ ఆయన అన్నారు.

శ్రీయుతులు చిట్టూరి ప్రభాకరచౌదరి, ఆర్. సత్యనారాయణరాజు, అప్పదాతసూర్యారావు, ఎ. వై. సి. అంజిరెడ్డి, ఎ. సుదన్‌మోహన్, ఆర్. మహీపంద, శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, దర్శనాల పాల్గొన్నారు.

శ్రీ మహీపంద ప్రసంగం పూర్తి గాకముందే ఉపసభాపతి శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్ సభను వేసి ఉదయం 8—30 గంటలకు వాయిదా వేశారు.

ప్రధానిసచివాలయం ఖర్చు రోజుకు నాలుగు వేలు

న్యూఢిల్లీ, డిశంబరు 15 : ప్రధాని సచివాలయానికై రోజుకు నాలుగవేల రూపాయలు ఖర్చు అవుతున్నది. రాజ్యసభలో కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నిన్న యీ విషయాన్ని తెలియజేశారు.

ప్రధాని సచివాలయానికై రోజుకు 30 వేల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. డి. మిశ్రా చేసిన ఆరోపణను ఖండిస్తూ శ్రీ గణేష్ పై ప్రకటనను చేశారు.

రెండు అప్రోప్రియేషన్ బిల్లులపై జరిగిన రెండుగంటల చర్చకు సమాధానం చెబుతూ శ్రీ గణేష్ పై విషయాన్ని పేర్కొన్నారు. ఈ బిల్లులను సభవారు ఆమోదించారు.

14 జాతీయ బ్యాంకుల ఆస్తి, ఆదాయ వ్యయపద్దులను తయారు చేయటంలో కొంత ఆలస్యం జరిగినమాట నిజమేనని మంత్రిఅంగీకరించారు. ఈ విషయంలో రిజర్వు బ్యాంకు ప్రస్తుతం కొన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరాంతంలోగా బ్యాంకులు ఈ పద్దులను సమరించవలసి వున్నది.

బీహార్ పాఠశాలల సిబ్బంది సమ్మె విరమణ

పాట్నా, డిసెంబరు 15 : బీహార్‌లోని అనుబంధ కళాశాలలు, ఇతర కళాశాలల ఉపాధ్యాయేతర సిబ్బంది గత 26 రోజులుగా చేస్తున్న సమ్మెను, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ జావెద్ హుస్సేన్ నిన్న శాసన సభలో చేసిన ఒక ప్రకటన దరిమిలా ఉపసంహరించుకున్నారు.

—:o:—

నాగపూర్, డిసెంబర్ 1 : రాష్ట్ర శాసన సభలో నిన్న ప్రేక్షకుల గ్యాలరీలోనుంచి నినాదాలు వేసిన ఆరుగురు ప్రత్యేక విదర్భవాదులకు మహారాష్ట్ర శాసన సభ 30 రోజుల జైలు శిక్షను విధిస్తూ తీర్పు ఇచ్చింది. ప్రదర్శకులలో ఒకరు ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ నేవు చెప్పు విసిరారు. అది శ్రీ నాయక్ కూర్చున్నచోటుకు కొద్ది దూరంలో పడింది. ఈ ప్రదర్శకులు ఫార్వర్డ్ బ్లాకు కార్యకర్తలని చెప్పబడుతోంది.

బాంబే బాక్సింగ్ :

భారత్ మోటార్స్ ఘన విజయం

(స్వకీయ విలేఖరి)

బందరు, డిసెంబరు 15: 16వ ఆంధ్ర రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పురుషుల విభాగంలో భారత్ మోటార్స్ (రాజమండ్రి) జట్టు నిన్న లీగ్ రవుండ్సులో విజయం సాధించి చాంపియన్ షిప్‌ను గెలుచుకొన్నది. రన్నర్స్‌గా మైసూరు జట్టు వచ్చింది.

నిన్న ఉదయం జరిగిన పోటీలో మైసూరు జట్టు సికింద్రాబాద్, దక్షిణ మధ్య రైల్వే జట్లను 29—27, 25—29, 29—27 స్కోరులోను భారత్ మోటార్స్ మధ్యప్రదేశ్‌ను 29—22, 29—20 స్కోరులోను వోడించారు.

ఈ పోటీలో 22 పురుషులజట్లు, 23 బాలుర జట్లు, ఏడు స్త్రీల జట్లు పాల్గొన్నాయి.

నిన్న సాయంకాలం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ పి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీమతి మణి శాస్త్రి బహుమతులను పంచిపెట్టారు. ప్రముఖ బాల్ బాడ్మింటన్ ఆటగాండ్రు పి. భావనారాయణ, ఎస్. వి. రాఘవరావు, ఎస్. వెంకటేశ్వరరావు బి. చంద్రశేఖరరావు, కె. రాజారావు, పి. వెంకటరత్నం జి. పిచ్చయ్యలను జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు శాలువలతో గౌరవించారు. శ్రీమతి ప్రసాద్ శ్రీ పిచ్చయ్యకు ప్రత్యేక బహుమతిగా స్వర్ణాంగళీయాన్ని బహూకరించారు అరున్‌కుమార్ (మైసూరు) నిర్మల (నెల్లూరు) లకు ప్రత్యేక బహుమతులు అభిదాయి (స్వ.)

ప్రధాని సచివాలయం ఖర్చు రోజుకు నాలుగు వేలు

న్యూఢిల్లీ, డిశంబరు 15 : ప్రధాని సచివాలయానికై రోజుకు నాలుగవేల రూపాయలు ఖర్చు అవుతున్నది. రాజ్యసభలో కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నిన్న యీ విషయాన్ని తెలియజేశారు.

ప్రధాని సచివాలయానికై రోజుకు 30 వేల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. డి. మిశ్రా చేసిన ఆరోపణను ఖండిస్తూ శ్రీ గణేష్ పై ప్రకటనను చేశారు.

రెండు అప్రోప్రియేషన్ బిల్లులపై జరిగిన రెండుగంటల చర్చకు సమాధానం చెబుతూ శ్రీ గణేష్ పై విషయాన్ని పేర్కొన్నారు. ఈ బిల్లులను సభవారు ఆమోదించారు.

14 జాతీయ బ్యాంకుల ఆస్తి, ఆదాయ వ్యయపద్దులను తయారు చేయటంలో కొంత ఆలస్యం జరిగినమాట నిజమేనని మంత్రిఅంగీకరించారు. ఈ విషయంలో రిజర్వు బ్యాంకు ప్రస్తుతం కొన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరాంతంలోగా బ్యాంకులు ఈ పద్దులను సమరించవలసి వున్నది.

గుంటూరు పాలిటెక్నిక్‌పై దుండగుల దాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 15 : నిన్న 150 మంది దుండగులు మూడు లారీలలో వచ్చి స్థానిక పాలిటెక్నిక్ కళాశాలపై దాడి జరిపారు. వీరు రాళ్లు సోడాబుడ్డి విసురుతూ అల్లరి చేయటం వలన పాలిటెక్నిక్ కేంద్రం, పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలకిటికీ తలుపులు పగిలి పాయ్యాయి.

కొద్ది రోజుల క్రితం పాలిటెక్నిక్ విద్యార్థులు తమకు లారీలో చోటు యివ్వనందుకు ఒక లారీ డ్రైవర్‌ను కొట్టారట. ఆ లారీ డ్రైవర్ వెళ్లి తన యజమానితో చెప్పి, నిన్న మూడు లారీలవెంట మనుషులను తీసుకు వచ్చి పాలిటెక్నిక్ కేంద్రంపై దాడి జరిపారు.

ఈ గలభాలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రానికి ఏ సంబంధం లేదు. అయితే యీ రెండు కేంద్రాలు ఒకే ఆవరణలో ఉండటం చేత దుండగులు దీనిపై కూడా రాళ్లు సోడా బుడ్లు విసిరారు.

అల్లరి వార్త చేరగానే రూరల్ పోలీసు డి. ఎస్. పి. శ్రీ బాబూరావ్ నాయకత్వాన పోలీసు బృందం అక్కడకు చేరింది. అయితే అప్పటికే దుండగులు పారిపోయ్యారు.

ఈ సంఘటనలో ఎవరికీ గాయాలు తగులలేదు. ఎవరినీ అరెస్టు చేయలేదు.

—:o:—

జనవరి 1 నుండి మందుల కొత్త ధరలు అమలు

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : మందుల ధరల సమీక్ష సంస్థ ఆమోదించిన మందుల కొత్త ధరలు 1971 జనవరి 1వ తేదీనుండి అమలులోకి వస్తాయని పెట్రోలియం రసాయనాల మంత్రి డా. త్రిగుణసేన్ నిన్న లోక్ సభలో ప్రకటించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ కన్వర్‌లాల్ గుప్త ప్రారంభించిన ప్రత్యేక చర్చకు మంత్రి సమాధానం చెబుతూ యీ ధరల వలవనిమయ దారులకు సంవత్సరానికి 20 నుండి 25 కోట్ల రూపాయల వరకు ఆదా అవుతుందని అన్నారు.

ఎమర్జెన్సీ పరిస్థితి వల్ల పార్టీకి దెబ్బ లేదు

గుజరాత్ పరిస్థితిపై నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : ప్రస్తుతం జరుగుతున్న రాజీనామాల తతంగంవల్ల తమ పార్టీకిగానిగుజరాత్‌లోని తమపార్టీ ప్రభుత్వానికి గాని ఎలాంటి దెబ్బలేదని సంస్థాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ నిజలింగప్ప విలేఖరులతో మాట్లాడుతూ ఈ రాజీనామా గురించి ముందుగానే తాము ఊహించామన్నారు. గుజరాత్ మంత్రివర్గంనుంచి రాజీనామా చేసినవారు పార్టీనుంచి కూడా నిష్క్రమిస్తారేమో తనకు తెలియదన్నారు.

సంస్థా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన శ్రీ మనూభాయ్ షా రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేయగలరని తాను ఆశిస్తున్నానని శ్రీ నిజలింగప్ప చెప్పారు. కాంగ్రెసు పార్టీలో నీలికలు వచ్చిన తరువాత సంస్థా కాంగ్రెస్ టిక్కెట్ పైనే శ్రీ షా ఎన్నికయ్యారని ఆయన అన్నారు.

శ్రీ షా కార్యకలాపాలను కొంతకాలంగా తాను గమనిస్తున్నానని ఆయన చెప్పారు.

ఎస్టేట రద్దు సవరణ బిల్లు

శాసన మండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 15 : ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) ఎస్టేట్ల రద్దు, రైత్వారీ సవరణ బిల్లు, 1970 ని రాష్ట్ర శాసనమండలి నిన్న ఆమోదించింది. ఈ బిల్లును శాసన సభ ఇదివరకే ఆమోదించింది. రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న శాసనమండలిలో బిల్లును ప్రతిపాదించారు.

శ్రీయుతులు యజ్ఞనారాయణ, రాజగోపాల నాయుడు బిల్లులోని అంశాల పట్ల కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి జవాబిస్తూ హైకోర్టు నిర్ణయానుసారం బిల్లును ప్రతిపాదించడం జరిగిందన్నారు.

కృష్ణాజిలా మెట్టతాలూకాలో వేలఎకరాలలో పంటకు దెబ్బ

పరిస్థితిగమనిస్తున్నట్లుఅసెంబ్లీలో తిమ్మారెడ్డి ప్రకటన: అవసరమైతే సహాయానికి హామీ

(ఆంధ్రపత్రికి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15 : అవనిగడ్డ తాలూకాలో 9700 ఎకరాలలో జొన్న, 10 వేల ఎకరాలలో ఉలవ పంటలు దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

వర్షాభావ పరిస్థితి కొనసాగినట్లయితే తిరు ఊరు, విజయవాడ, గన్నవరం తాలూకాలోని మెట్ట ప్రాంతాలు కూడా దెబ్బతిన గలవని ఆయన అన్నారు.

దెబ్బతిన్న గ్రామాల వివరాలు జనవరి నెలరంభంలో తెలియ గలవన్నారు.

ఎకరాలలో కంది, 21 ఎకరాలలో జొన్న పంటలు దెబ్బతిన్నాయన్నారు. నూజివీడు తాలూకాలో 9700 ఎకరాలలో జొన్న, 10 వేల ఎకరాలలో ఉలవ పంటలు దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

వర్షాభావ పరిస్థితి కొనసాగినట్లయితే తిరు ఊరు, విజయవాడ, గన్నవరం తాలూకాలోని మెట్ట ప్రాంతాలు కూడా దెబ్బతిన గలవని ఆయన అన్నారు.

దెబ్బతిన్న గ్రామాల వివరాలు జనవరి నెలరంభంలో తెలియ గలవన్నారు.

నేపాల్‌తో వాణిజ్య చర్చలు

భారత్ ఆశాభావం : లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 15 : వాణిజ్యం, సరుకుల రవాణా సౌకర్యాలు మొదలయినవాటి గురించి నేపాల్‌తో ప్రస్తుతం జరుగుతున్న చర్చలు పరస్పర లాభదాయకమయిన ఒప్పందానికి దారితీయగలవన్న భారత్ ప్రభుత్వం ఆశాభావాన్ని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్ర సింగ్ నిన్న లోక్‌సభలో పునరుద్ఘాటించారు.

న్యూఢిల్లీలో జరుగుతున్న ఈ చర్చల వివరాలను గురించి శ్రీ డి. ఎన్. పటోడియా, సరి పెట్టుకుని సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ సింగ్ జవాబిచ్చారు.

ఏ అంశాల విషయంలో చర్చలు పురోగతి చెందడం లేదని సభ్యులు అడిగారు. కొన్ని ఇబ్బందులు వున్నమాట వాస్తవమేనని, అయితే వీటిని నివారించడానికి ఉభయ పక్షాలు ప్రయత్నిస్తున్నాయని మంత్రి చెప్పారు.

తమ పరకులకు రాదికావాలనుకుండా సంపించాలని నేపాలీ ప్రభుత్వం పట్ట

తమిళనాడులో బోధనా భాష సమస్యపై అఖిలపక్షసమావేశం

భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు ముఖ్యమంత్రి కరుణానిధి వెల్లడి

మద్రాసు, డిసెంబరు 15: బోధనా భాష సమస్యపై తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న ఇక్కడ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పార్టీ నాయకులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఈ సమావేశం అనంతరం శ్రీ కరుణానిధి పత్రికల వారితో మాట్లాడుతూ ఈ నాయకుల అభిప్రాయాలను మూడు విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులకు తెలియజేసి, వారి అభిప్రాయాన్నికూడా తెలిసికొని ప్రభుత్వం తమ చర్య తీసుకొనగలదని తాము ఈ సమావేశంలో తెలిపినట్లు చెప్పారు.

నాయకులలో కొందరు కాలేజిస్థాయిలో బోధనాభాషను ఎన్నుకునే స్వాతంత్ర్యాన్ని విద్యార్థులకు ఇవ్వాలని కోరారు. మరికొందరు తమిళభాషను శీఘ్రగతిని బోధనాభాషగాతేయాలని మూడవవర్గం ఇంకా కొందరపాటు పనికి రాదని చెప్పిందని ఆయన అన్నారు. వైస్ చాన్సలర్లతో ముఖ్యమంత్రి నిన్న యీ సమావేశానికి ముందు మాట్లాడారు.

విద్యార్థులలో కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. ఒకవర్గం వారు బోధనా భాషను ఎంచుకునే విషయాన్ని తమకు వదలివేయాలని కోరగా, మరో వర్గం తమిళమే కొనసాగాలని కోరారు. మాయవరంలో విద్యార్థులతో తామిటీవల జరిపిన సమావేశంలో ఆయా విషయం స్పష్టమైందన్నారు.

నాయకులు తెలిపిన అభిప్రాయాలకు అనుగుణంగా, విద్యార్థులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోగలదని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

బోధనాభాష విషయంలో స్వేచ్ఛకావాలన్న విద్యార్థుల వాదనను సంస్థా కాంగ్రెస్, రిపబ్లికన్ పార్టీ, యునైటెడ్ పార్టీ, ముస్లిం లీగ్, తమిళవాడు కష్టజీవుల పార్టీల నాయకులు సమర్థించగా, బోధనా భాషగా ఒక్క తమిళ భాషనే ఉంచాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, తమిళఅరసు కజగం, పి.ఎస్.పి. నాయకులు చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ ఎ. ఆర్. దామోదరన్ (యునైటెడ్) మాట్లాడుతూ, యీ సమావేశం వల్ల కలిగిన ఒకే ఒక ఫలితం అరెస్టు అయిన విద్యార్థులపై కేసులు ఉపసంహరణ జరుగడమన్నారు.

నిన్న రాష్ట్రంలో యీ క్రింద సంఘటనలు జరిగాయి. కోయంబత్తూరు లోని మూడు కళాశాలలలోని సుమారు మూడు వేల మంది విద్యార్థులు సమ్మె చేశారు. గత బుధవారంనుండి సమ్మెలో వున్న కోయంబత్తూరు ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజిని క్రిస్టిమస్ శలవులకు మూసివేశారు. మద్రాసు నగరంలోని ఎం. టి. ఐ. విద్యార్థులు, రామకృష్ణమిషన్ విద్యార్థులు సమ్మె చేశారు.

బోధనాభాష సమస్యపై తాము అసెంబ్లీలో చేసిన ప్రకటనను కొన్ని పత్రికలు తప్పుగా ప్రకటించాయని శ్రీ కరుణానిధి అన్నారు.

తమిళాన్ని ప్రారంభించిన తర్వాత ఇంగ్లీషును నిర్లక్ష్యంచేయలేదనీ, యీ వివరాలను తెలిపే నివేదికను నాయకులకు అందజేశామని చెప్పారు.

దీనిలో ఇలా వుంది: 1966—67 లో సి. యు. సి. లో తమిళబోధన భాషలోని విద్యార్థులు 4600, ఇంగ్లీషు మీడియంవారు 42,672.

1967—68 లో తమిళం 6400, ఇంగ్లీషు 49,135గురు, 68—69లో తమిళం 13784గురు, ఇంగ్లీషు మీడియం వారు 45,959 మంది, 69—70లో తమిళం 19,512, ఇంగ్లీషు 46,426గురు, 70—71లో తమిళం 20,638, ఇంగ్లీషు 49420 మంది.

బి. ఎ.లో 1969—70లో తమిళంలో 3739, ఇంగ్లీషులో 11,963మంది, 70—71లో తమిళంలో 4027, ఇంగ్లీషులో 14581 మంది.

బి. ఎస్‌సి. లో 69—70లో తమిళంలో 1887, ఇంగ్లీషులో 10,643గురు, 70—71లో తమిళం 2282, ఇంగ్లీషులో 12,455 మంది.

పరిణామజీవుల ప్రయోజనాలకు విరుద్ధమైన మునిసిపల్ చట్టం

నెలూరులో జరిగిన రేటుపేయర్లసభ తీర్మానం

నెల్లూరు, డిసెంబరు 15: ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం 1965 లోని సెక్షన్ 85 (2) మునిసిపల్ చట్టబద్ధ ప్రయోజనానికి వ్యతిరేకంగా ఉన్నదని పారిశ్రామికంగాను, ఆర్థికంగాను పట్టణాల అభివృద్ధి తగ్గిపోగలదని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ రేటు పేయర్ల సంఘం వారి ప్రతినిధులు ఇక్కడ తీర్మానించారు.

యజమానుల ఆక్రమణలో ఉన్న ఇండ్లకు అద్దెలకు ఇచ్చిన ఇండ్లకు మధ్య చట్టం వివక్షతను చూపుతున్నదన్నారు.

పురపాలక సంఘ ప్రాంతాలలో ఇంకా ఇండ్లు కట్టే కార్యక్రమానికి ఆటంకంగా నిలిస్తుందని కూడా వారు తీర్మానించారు.

చట్టంలోని ఆ నిబంధనలు భారత రాజ్యాంగంలోని 14 వ నిబంధనకు వ్యతిరేకమని పేర్కొన్నారు.

ఈ దిగువ సభ్యులతో ఒక కార్యాచరణ సంఘాన్ని నిర్మాణం చేశారు.

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం తీర్మానాలను ప్రతిపాదించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి బలపరచారు.

ఈ దిగువ సభ్యులతో ఒక కార్యాచరణ సంఘాన్ని నిర్మాణం చేశారు.

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షులు, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రధానకార్యదర్శి, శ్రీయుతులు ఎం. రామమోహనరావు పి.హెచ్. శ్రీరామమూర్తి, పి.ఆర్. వెంకటేశ్వరరావు పి.హెచ్. సూర్యనారాయణ, వి.రామయ్య, పి.హెచ్. రామయ్య, కె. సూర్యనారాయణ, ఎం. శ్రీరామమూర్తి లు సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

పురపాలక సంఘాలకు సెకండు పాటశాలలు నిర్వహించడానికి ప్రభుత్వంవారు మూరుశాతం గ్రాంటులు ఇవ్వాలని కోరారు.

అమ్మకం పన్ను, రాష్ట్ర వికై పన్ను, మోటారు శకటాల పన్నులలో పురపాలక సంఘాలకు సరసమైన వాటామనుఇవ్వాలని కూడా కోరారు.

మునిసిపల్ రేట్‌పేయర్ల ప్రత్యేకమహాసభ 13 ఉదయం నెల్లూరులోని శ్రీ తిప్పరాజు వేంకటసుబ్బయ్య సదనములో 10 గంటలకు ప్రారంభమైనది. 12వ వచ్చిన ప్రతినిధులుగాక గూడూరు—చిత్తూరు, మార్కాపురం మున్సిపల్ పట్టణాల ప్రతినిధులతో పురప్రముఖులతో వ్యాయామాలతో హాలు నిండిపోయినది. శ్రీ టి. బి. నిటల్ రావు ప్రార్థన చేశారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చింతా శ్రీరామమూర్తి పెద్దలను ఆహ్వానించారు. ప్రారంభకులు శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షులు శ్రీ వడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి స్వాగతసంఘాధ్యక్షులు శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం వేరొకమిత్రులు ఆశీనులుకాగానే పుష్పమాలలు వేయబడినవి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గుర్రం వెంకట సుబ్రహ్మణ్యం తమ స్వాగత వచనములో 1965 మున్సిపల్ చట్టములోని లోపములను వివరించి రాజ్యాంగ విరుద్ధమైన ఈ చట్టమును సవరించక పోతే అసంఖ్యాకులు ముఖ్యంగా కావూరం వుండే యజమానులు ప్రావర్తిత్వాల్ మీదపోసే పన్నులవల్ల కూలిపోగలరనీ, ప్రభుత్వం యిప్పటికే ఈ విధానంవల్ల బయలుపడిన అనిమీతిని గమనించి చట్టమును సవరించాలనీ పాత మున్సిపల్ చట్ట పన్నుల విధానమే శ్రేయస్కరమనీ అందుకు రేట్‌పేయర్లు ఆందోళన సాగించాలని అన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి నివేదిక సమర్పిస్తూ, సంఘం స్థాపన అయిన 1962 నుంచి సంఘం ద్వారా జరుగుతున్న కృషిని వివరించి లా కమిషనుకు నివేదిక యిచ్చినా పెలెక్టు కమిటీలో సభ్యులు యెదిరించినా ప్రభుత్వం శాసనసభలో తనకు మెజారిటీవల్ల 1965 చట్టమును రూపొందించినదనీ, 5 ఏండ్ల తర్వాత 1—4—70 నుంచి చట్టము అమలు జరుపు ప్రయత్నిస్తే యిప్పటికి 5 మునిసిపాలిటీలలో మాత్రమే పని జరిగిందనీ అందులో విజయవాడ రేట్‌పేయర్లు హైకోర్టుకు పోయి స్టే తెచ్చారనీ, అది ప్రభుత్వం గమనించి విజయవాడలో రివిజను కార్యక్రమం నిలిపివేసిందనీ, రాష్ట్ర వ్యాప్తంగా రివిజను కార్యక్రమం ప్రభుత్వం నిలిపి వేస్తుందని యీడీ వార్తవచ్చి ఆగిపోయినదనీ ప్రభుత్వం మునిసిపాలిటీలను రేట్‌పేయర్లను పరీక్షించుచున్నదనీ—రేట్‌పేయర్లు రాష్ట్ర వ్యాప్తంగా మేల్కొన్నారని, ప్రజాభిప్రాయమునుగుర్తించి ప్రభుత్వం చట్టమును సవరించకపోతే విపరీత పరిణామాలు సంభవించ గలవనీ మున్సిపాలిటీలను కాదని, ఛైర్మెనుల చాంబరును కాదని రేట్‌పేయర్లను నిర్లక్ష్యంచేసి ప్రభుత్వం చట్టమును అమలు చేయజాలదనీ చాలా పట్టణాలలో రేట్‌పేయర్లు సంఘాలుఏర్పడినవనీ, తక్కినచోట్లకూడా సంఘాలు ఏర్పరచి రాష్ట్ర సంఘములో చేరి 1965 చట్టమును పన్నుల విధానమును మార్చే వరకూ కౌన్సిలులకు అధికారాలు వచ్చే వరకూ రేట్‌పేయర్లు ఆందోళన సాగించాలనీ రివిజను కార్యక్రమములలో రేట్‌పేయర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి శ్రీ సి. శ్రీరామమూర్తి, డా: కె. ఎల్. రావు, తెన్నేటి విశ్వనాథం, డా: తెన్నేటి చలపతిరావు, ఎ. మాధవరావు, పి. పుల్లారెడ్డి (గద్వాల్) యన్. మోహన్‌రావు (నిజామాబాద్) ప్రభృతులు సందేశాలను పంపి వినిపించారు.

నెల్లూరు చెయిర్మెను శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

అనంతశయనం అయ్యంగారి హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘచట్టం 1965 ననుసరించివన్నుల విధింపు విషయంలో రెండు రకాలుగా ఇళ్లను వర్గీకరించడం న్యాయశాస్త్రానుమతంకాదని, రాజ్యాంగంరీత్యాను సరయినది కాదని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ రేట్ పేయర్ల ప్రత్యేక మహాసభలో ప్రారంభోపన్యాసం గావిస్తూ శ్రీ ఎం. [illegible] అయ్యంగార్ పేర్కొన్నారు.

ఇటువంటి వివక్ష చూపుతున్న చట్టాన్ని రద్దు చేయించడానికి రాజ్యాంగ విహితంగా శాంతియుతమైన పద్ధతుల ద్వారా ప్రయత్నించడానికి అనువైన మార్గాలను ఆలోచించడమే ఈ మహాసభ లక్ష్యమని శ్రీ అయ్యంగారు పేర్కొన్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగారు తమ ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు:

యజమాని కావూరం ఇంటున్న ఇళ్లు, అద్దెకివ్వబడినవారు ఉంటున్న ఇళ్లు అంటూ రెండు రకాలుగా వివక్షత పాటించి మూడట మనేది, ఇటువంటి శాసనం అమలుపరచడం జరిగినది ఒక్క మన రాష్ట్రంలో తప్ప దేశంలో మరే రాష్ట్రంలోనూ లేదు. మునిసిపల్ పన్నులు ఇళ్లు, భవనాలు యొక్క అద్దె విలువనుబట్టి నిర్ణయించడం మన దేశంలో పరిపాటి అయింది. బ్రిటిష్ స్థానిక సంస్థ చట్టాల నమూనానే మనంకూడా అనుసరించాము. 1951లో నియమించబడిన స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితుల విచారణ సంఘం, ఇళ్ల నిర్మాణమునుబట్టి పన్ను విధించే ప్రతిపాదన యోగ్యతా యోగ్యతలను పరిశీలించి, ఇళ్ల పెట్టుబడి విలువ నిర్ణయానికి ప్రతిపాదిక అనిశ్చితంగా ఉంటుంది గనుక మన ఆదేశమునుంచి అనుసరిస్తున్న పన్ను పద్ధతే బాగున్నదని మార్పు అవసరమని అభిప్రాయపడింది. కలకత్తా కార్పొరేషన్ దర్యాప్తు సంఘం కూడా అద్దె విలువనుబట్టి పన్ను విధించడమే బాగుంటుందని సూచించింది. పన్నుల విచారణ సంఘం (1954) కూడా అదే విధంగా అభిప్రాయపడింది. స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితుల విచారణ సంఘం ఇంటి విలువనుబట్టి పన్ను విధించే పద్ధతి అనుసరిస్తే, అనిశ్చితికి దారి తీస్తుందని కూడా పేర్కొనింది. మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టం ప్రకారం అద్దె విలువనుబట్టి పన్ను విధించబడుతుందని, హైదరాబాద్ జిల్లా మునిసిపాలిటీల చట్టం ప్రకారం కూడా అంతే. దేశంలో అమలులో ఉన్న మునిసిపల్ చట్టాలన్నింటికి విరుద్ధంగా 1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టం మొదటిసారిగా ఇళ్ల విషయం వివక్షత పాటిస్తూ అమలులోకి వచ్చింది.

ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినవారు ఇటువంటి వివక్షత వల్ల వచ్చే ఫలితాలు ఎలా ఉంటాయో జాగ్రత్తగా పరిశీలించలేదు. ఏ విధానాన్ని బట్టి, నిష్పక్షాత్మకం అనుకునే ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చారో అర్థం కాదు. మున్సిపాలిటీల ఆదాయాన్ని పెంచగలమనే ఆశతో వివక్షతతో కూడిన ఈ చట్టాన్ని చేశారు.

మూలంగా ఆదాయంపెరుగుతుందా అనేది చెప్పడం కష్టం. ఇరుచినట్లు యీకవేళఆదాయం పెరిగినా అది పట్టణాల అభివృద్ధి చెందడానికి దోహదం ఇచ్చేదిగా ఉండదు. పట్టణాల అభివృద్ధిని కుంటుపడేట్లు చేస్తుంది. ఇటువంటి చర్యను ప్రభుత్వం ఎందుకు తలపెట్టిందో తెలియదు. పరిశ్రమాభివృద్ధికి పట్టణాలు కేంద్రాలు. పరిశ్రమలను గ్రామాలలో పెడితే గ్రామాలుకూడా పట్టణాలుగా అభివృద్ధి చెందుతాయి. పరిశ్రమలు పెంపొందినప్పుడు ఇళ్లు కూడా అసంఖ్యాకంగా నిర్మాణం కావాలి. ఇటువంటి పన్నులను విధిస్తూ విధిస్తూ, నిర్బంధాలను కల్పిస్తూ ఇళ్ల నిర్మాణం ఎక్కువ కాకుండా గ్రామాల ప్రజలు గ్రామాలలోనే ఉండాలని, పట్టణాలకు తరలి రాకూడదని అనుకుంటే ప్రభుత్వ విధానమయితే, ఆ విధానాన్ని ఎంతగా రద్దు చేసుకుంటే అంత మంచి.

ఇంటి యజమానులు కావూరం ఉంటున్న ఇళ్లకు ఆ ఇళ్ల నిర్మాణం విలువను బట్టి పన్ను విధించాలనే నిబంధనను ఇళ్లు ఎందుకు కట్టామో, అద్దె ఇళ్లలో ఉండేవే మేలన్న అభిప్రాయానికి వస్తారు. ఇప్పుడూ ఆలోచనలో ఉన్న పట్టణ ఆస్తి గరిష్ఠ పరిమితి గనుక అమలులోకి వస్తే ఈ మాత్రం ఇళ్లుకూడా లభ్యం కావు. కనీసం ఇళ్లు కట్టుకున్నవారు తమ ఇళ్లలో కాపురం ఉండకుండా నిరుత్సాహపరచేటటువంటి, గరిష్ఠ పరిమితి నిర్ణయిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని నిరోధించేటువంటి, పన్నుల విధానాలవల్ల పట్టణాలు పెరగవు. వాసయోగ్యమైన ఇళ్ల సంఖ్య పెరుగదు. మధ్య తరగతి ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్దారులు, ఇతరులు ఒక వ్యాపారంగా ఇళ్లు నిర్మించడం ఆగిపోతుంది. భారీ సంఖ్యలో ప్రభుత్వం ఇళ్లు నిర్మించలేదు. లేదా అద్దెకూడా తన ఉద్యోగులకు ఇవ్వలేదు. ఈ విధంగా దేశ ఆర్థిక పరిస్థితి కుంటుపడుతుంది. విగత రాష్ట్ర ప్రభుత్వాలు ఏవీ అనుసరించకుండా ఉన్న ఈ విధానాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అనుసరించడం చోద్యంగా ఉంది.

రెండు రకాల ఇళ్లు మధ్య—ఇంటి యజమాని కావూరం ఉండే ఇళ్లు, అద్దెకివ్వబడిన ఇళ్లు— వివక్షత చూపడం చట్ట విరుద్ధమే కాకుండా ఈ దిగువ కారణాలవల్ల రాజ్యాంగ విరుద్ధం కూడా అవుతుంది.

ఒకే మున్సిపాలిటీలో స్వంత ఇళ్లలో కాపురం ఉండే ఇంటి యజమానులు తమ ఇళ్లను అద్దెకిచ్చే ఇంటి యజమానులకన్నా ఎక్కువ పన్ను చెల్లించవలసి ఉంటుంది గనుక, చట్టం దృష్టిలో వీరిని వేరు వేరుగా చూడటం జరుగుతుంది గనుక, ఇది ప్రాథమిక స్వత్వాలకు సంబంధించిన 14వ అధికరణానికి విరుద్ధం. ఒకే పట్టణంలో ఉన్న భూములకు ఇళ్లకు మధ్య వ్యత్యాసాన్ని పాటించడం కూడా సమర్థనీయంకాదు.

పైగా ఈ పన్ను వ్యక్తులయొక్క, కంపెనీలయొక్క ఆస్తుల నిలువపై విధించే పన్ను తరహాకు చెందినది. ఈ తరహా పన్ను రాజ్యాంగంలో 7వ షెడ్యూలు 1వ జాబితాలో 86వ అంశం క్రింద కేంద్రప్రభుత్వం [illegible] భవనాలు, ఇళ్లపై పన్ను 7వ షెడ్యూలు 2వ లెంబర్ స్టేట్ జాబితాలోని 49వ అంశం క్రింద పేర్కొనబడినా, 7వ షెడ్యూలులోని 2వ జాబితా 49వ అంశానికి 1వజాబితా 86 అంశానికి వరసాలు. అంతేగాని విడివిడిగా ఒకదానిలో ఒకటి సంబంధం లేనిదిగా చూడరాదు.

ఇంకో విధంగాకూడా చట్టం విరుద్ధం. శాసనసభ పన్నులను తనకుతానే విధించుకుండా అధికారాన్ని కార్యనిర్వాహకవర్గానికి దఖలుపరచింది. ఇది నియమించి అధికార దత్తము.

స్థలాల, భవనాల విలువల మదింపు చేసేటప్పుడు అందులో ఉన్న పర్నిచర్, యంత్రాలు, ఎగ్జైరాకూడా ఆ విలువలో చేర్చాలి అని చట్టంలో 87 (3) నిబంధన పేర్కొంటున్నది. ఇటువంటి నిబంధన చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొన్నది. కనుక మునిసిపల్ చట్టాన్ని 87 (3) నిబంధనలను తొలగిస్తూ సవరించాలి. చట్టాన్ని సవరించకుండా డిపార్టుమెంటల్ ఆదేశాలు జారీచేసినంత మాత్రాన పాడుదు. మళ్లీ ఎప్పుడయినా దానిని ఉల్లంఘించడం జరుగవచ్చు. అదీగాక 86వ నిబంధన ప్రకారం జి.ఒ. జారీ చేసేటప్పుడు అనుసరించవలసిన విధానాన్ని అచ్చితంగా అనుసరించలేదు.

నివక్షతతో కూడిన ఈ పన్ను రాజ్యాంగ విరుద్ధమవడంఅటుంచి,ఇదిఆచరణదుస్సాధ్యము అనుచితము, అసమర్థనీయముకూడా. ఒక పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని ఇళ్ల విలువ నిర్మింపబడిన ఆ ఇళ్ల విస్తీర్ణాన్ని బట్టి లెక్కి కడుతున్నారు. అయితే ఇళ్లన్నీ ఒకే రకంగా కడితే ఏమో అలా ఒకే రకంగా కట్టడమనేది జరుగదు కనుక ఇళ్ల విలువ మదింపు చేయడం చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు యిచ్చింది.

అలాగే డిప్రిషియేషన్. ఈ పనిని పాంకే ఇక పరిజ్ఞానం లేని అధికార్లకు ఒప్పగించడం, సరి అయిన మదింపుకు దారితీయదు ఇంటి యజమాని తాను ఒక భాగంలో ఉంటూ, మిగతా భాగాన్ని అద్దె కిచ్చినప్పుడు మరీ చిక్కులు ఎస్తాయి. తాను ఉంటున్న భాగంనుంచి మారవచ్చు లేదా ఇంకా కొంత భాగాన్ని తను ఉండడానికి తీసుకోవచ్చు. ఈ మార్పులు తరచు జరుగవచ్చు. మళ్లీ కొత్త మదింపులు చేయాల్సి ఉంటుంది. మార్పులు, చేర్పులు గురించి విలువ నిర్ణయంలో తగాదాలు రావచ్చు. మునిసిపాలిటీ తక్కువ ఖర్చుతో కూడా వ్యాజాలలో ఇరుక్కోనవలసి వస్తుంది.

ఈ కొత్త చట్టం వలన వచ్చే అదనపు ఆదాయం ఈ ఇబ్బందులకు ఖర్చుకు తగినట్లుగా ఉండదు. కేవలం అద్దె విలువన్నబట్టి పన్ను విధించే పద్ధతి అనుసరించేటటుయితే, ఇళ్ల సంఖ్య పెరుగుతుంది. పరిశ్రమలు, వ్యాపారం పెగడానికి దోహద మవుతుంది.

కాబట్టి ఈ విషయాలను ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలని నా విజ్ఞప్తి.

ఈ సమస్యలను ఎదుర్కొని తమ సాధిక బాధకాలను ప్రభుత్వానికి వివరించి వాటిని పుద్ధి చేసుకొనడానికి ఇళ్ల గల ప్రజలు రేట్ పేయర్ల సంఘాలలో చేరి ఇందుకు కృషిచేయాలనికూడా శ్రీ అయ్యంగార్ విజ్ఞప్తి చేశారు.

—:o:—

వివాహము

శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠి కుమారులు శ్రీ వెంకటరత్నం ప్రేమపుత్రిక చి: సౌ: వెంకటలక్ష్మీ బాలత్రిపురసుందరికి శ్రీ గుండా సుబ్బారావు (విజయవాడ) కుమారులు చి: మధుసూధనరావు ఎం. ఎస్. సి.కి విజయవాడలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల బహిరంగ నాటకశాల వేదికమీద అతి వైభవంగా కళ్యాణం జరిగింది.

ఈ సందర్భంలో ప్రఖ్యాత సినిమా వేద్య గాయకులు శ్రీ పిఠాపురం నాగేశ్వరరావు, శ్రీమతి విజయలక్ష్మీ జ్ఞానారావు, సినీ ఆర్కెస్ట్రా మద్రాసు లలిత సంగీతం గానం చేశారు.

వివాహానికి సంగీతానికి అనేక మంది ప్రముఖులు, మిత్రులు బంధువులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

విజయవాడ రైల్వే కాలనీలో

ఆంజనేయవిగ్రహంతొలగింపు

దేవాదాయ మంత్రి విచారణ

విగ్రహాన్ని తిరిగి ఇప్పించేందుకు తగుచర్య తీసుకోగలమని శ్రీ రామలింగరాజు హామీ

విజయవాడ, డిసెంబరు 15: ఎన్టీఆర్ రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఇక్కడ సత్యనారాయణపురం రైల్వే కాలనీకి విచ్చేసి అక్కడ ప్రతిష్ఠించబడిన ఆంజనేయస్వామి విగ్రహం తొలగింపు విషయం విచారించారు.

ఈ సందర్భంలో రైల్వే స్థలంలో మత సంబంధమైన నిర్మాణాల గురించి రైల్వే మాన్యుల్‌లో వున్న నిబంధనను అక్కడి భక్తులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఆ నిబంధన ప్రకారం ఆచరించవలసిన విధానాన్ని మన రిపబ్లిక్ అతిచిన్న విషయాలలో తప్ప నిర్మాణం కూడా జిల్లా మేజిస్ట్రేటు అధికారం లేకుండా తొలగించకూడదు అని నిర్మష్టంగా పేర్కొనబడింది. విగ్రహాన్ని మళ్లీ ఇప్పించే ప్రయత్నం చేస్తామని మంత్రి పోలీసు యిచ్చినట్లు అక్కడి వారు చెపుతున్నారు.

ఈ ఉదయం దేవాదాయ శాఖ అసిస్టెంటు కమిషనరు శ్రీ కె. శేషారావు విగ్రహంవద్దకు విచ్చేసి దర్యాప్తు చేశారు. పలువురు భక్తులు వారికి జరిగిన విషయాన్ని వివరించారు. అనంతరం శ్రీ శేషారావు పోలీసు అధికారులతో సంప్రతింపులు జరిపారు. పోలీసు దర్యాప్తు ఏ దశలో వున్నది తెలుసుకుంటున్నారు.

దేవాదాయ శాఖ అసిస్టెంటు కమిషనరుకు అక్కడి భక్తులు వివేదించిన దానిలో ఆకాలనీలో నివసిస్తున్న 5 వేలమందికే కాక చుట్టు ప్రక్కల నివసిస్తున్న సుమారు 10 వేల జనాలకు కూడా దేవాలయం లేదని అందువల్ల ఈ దేవాలయం వారందరికి వినియోగపడగలదని వివరించారు.

ఆంజనేయస్వామి విగ్రహాన్ని తిరిగి స్వాధీనం చేసేందుకు ఆలయ నిర్మాణానికి స్థలం ఇప్పించేందుకు దేవాదాయశాఖ అధికారులు సహాయపడవలసిందిగా వారు అర్థించారు. పరిస్థితులు చూస్తే ఇక ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించేట్టు కనిపిస్తోంది.

డివిజనల్ మేనేజరు చెండింటు శ్రీ ఆర్. శ్రీనివాస్ విగ్రహం ప్రతిష్ఠ చేసిన చోటికి వచ్చి పరిశీలించారు. కాలనీ నివాసులైన కొందరు రైల్వే ఉద్యోగులు నిన్నటి రోజు డివిజనల్ మేనేజరు చెండింటును కలుసుకున్నారు.

ప్రతిష్ఠించబడిన విగ్రహం పొయిన వెంటనే మూడు చిన్న ఆంజనేయస్వామి బొమ్మలను అక్కడ పెట్టుకొని భక్తులు భజనలు కొనసాగిస్తూనే వున్నారు.

రైల్వే అధికార్ల చర్యను తీవ్రంగా నిరసిస్తూ వెంటనే విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో ఉంచాలని గాయపడిన ప్రజల హృదయాలను శాంతింప చేయాలని పురప్రముఖులు శ్రీయుతులు బోను వెంకటేశ్వరావు, బాయన అప్పారావు, దొడ్డవజీరు నటరామచంద్రరావు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ పురజనులు వేలాదిగా రైల్వే కాలనీకి వెళ్ళి ఆంజనేయస్వామివారి పీఠం వద్ద సందర్శించి మరల స్వామివారిని మళ్ళీ ప్రతిష్ఠించేవరకూ స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తూ ప్రజాశక్తిని ప్రదర్శించాలని తీర్మానించారు.

ఇపుడు ప్రత్యేకముగా నిన్నిక చేయబడిన సీటులు చూపబడుచున్నవి.

అనకాపల్లిలో
ఇంక కొద్దిరోజులు మాత్రమే
20-12-70 (ఆదివారం)
ఆఖరి రోజు
మ.గం.3, సా.గం.6లకు 2ఆటలుమాత్రమే

గ్రేట్ ఓరియంటల్ సర్కస్



విశాఖపట్నం
మహారాణిపేటలో
23-12-70 బుధవారం
సా॥ 7గం.కు బ్రహ్మాండమైన ప్రారంభంకై వేచియుండండి
—SUVARNA

ఓగలె ప్రభాకర్ లాంతర్లు



దేదీప్యమానమైన
కాంతికి
దివ్యంగా
ఎప్పుడూ
ఆధారపడదగినవి

ఓగలె గ్లాస్ వర్క్సు లిమిటెడ్, ఓగలెవాడి, డిస్ట్రిక్ట్ సతారా.

ఆంధ్రదేశంలోని ముఖ్యకేంద్రాలలో
డిసెంబర్ 19 విడుదల!



ఆడుతూ పాడుతూ నవ్వించు
బాబూ మూవీస్
"ఉండమ్మా బొట్టుపెడతా"
శ్రీధరి సుందరం దర్శకుడు కె. విశ్వనాథ్ సంగీతం కె. చక్రవర్తి మహాదేవ్
శ్రీధరి లిమిటెడ్

అన్నీ అభిరుచిగల పాటలు!
* రావమ్మా మహాలక్ష్మి రావమ్మా!
* ఎందుకీ సందేహాలు? సందేహాలు...
* అడుగడుగున గుడివుంది!
* బాలుతో నిదురపో జాబిలిమామా!
* శ్రీశైలం మల్లన్నా
* చుక్కలతో చెప్పాలనీ ఏమనీ?

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226

సెంట్రల్ పి. డబ్ల్యుడి. వైజాగ్ టెండర్లు

ఈ క్రింద తెలియ వర్చిన పనులకుభారత ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి, 6—53—4 హార్బర్ అప్ లాండ్స్, విశాఖపట్నం—3 వారు పీలు చేసిన బిలం రేటు కంపోజిట్ టెండర్లనుకోరుతున్నారు.

(1) భవనముల పని.

(2) ఇంటర్నల్ వాటర్ సప్లయి అండ్ శానిటరి ఇన్‌స్టలేషన్స్.

టెండర్లను పి. పి. డబ్ల్యు డి చెగురించి అడి అర్హతగలకంట్రాక్టర్లనుండియు పంపియు తీం. ఇ. ఎన్. రైల్వేస్, రాష్ట్ర పి. డబ్ల్యుడి లలో తగిన తరగతులలో రిజిస్టర్డైన కంట్రాక్టర్లనుండి 2 జనవరి 1971 సా 3 వరకు కోరబడుచున్నవి.

విశాఖ పట్నం వద్ద భారత్ పెవి స్టేట్ ఇండ్ వెజల్స్ లిమిటెడ్ బవున్‌షిప్ మొదటి దశ నిర్మాణము: సబ్‌పెడ్: ఏది సదనములకు హాస్పిటల్ భవనము నిర్మాణము— ఇంటర్నల్ వాటర్‌సప్లయి శానిటరి ఇన్‌స్టలేషన్)తోపాటు (స్టేజి I)

అంచనా విలువ రు. : 2,27,445

వివరణ:—

1. భవనముపూర్తిగా రు. 1,91,560
2. ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరిఇన్‌స్టలేషన్స్‌వగైరా రు.35,885

ధరావతు రు. 5,686

టెండర్లు అదే రోజు సా. 3—30 గంటలకు తెరవబడును. ధరావతు డబ్బును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేసి